యేసుక్రీస్తు అందరికీ ప్రభువు ★

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

RNI APTEL / 2006 / 17980
Postal Regd.No. Vsp- 142 / 2015-2017

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST, ADARSHANAGAR,
VISAKHAPATNAM - 530 040. ANDHRA PRADESH, INDIA.
Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 9 సంచిక : 11
ఎడిటర్ : వై.కనకరాజు
2015 మార్చ్ 16-31 పేజీలు : 8 ₹ : 5


PUBLISHED FROM
VISAKHAPATNAM

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు ★




నచ్చిన పని కాదు, ఇచ్చిన పని చేయాలి
- డా. గరికపాటి నరసింహారావు

యేసు కోసం చావడం సులువు. బ్రతకడమే కష్టం. బ్రతకాలంటే అనుక్షణం చావాల్సిందే.
- అపో.రంజిత్ ఓఫీర్, హైద్రాబాద్.





గుర్తొచ్చినప్పుడు ప్రేమ చూపడం కాదు గుర్తుపెట్టుకొని ప్రేమ చూపించాలి!
- జగపతి బాబు, స్వాగతం చిత్రంలో




ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★

ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసుక్రీస్తు జననం , జీవనం , మరణం , పునరుత్థానం సంచలనాలే. నేడు శకపురుషుడు ఆనాడు పసిబాలుడైన యేసుక్రీస్తే మనందరి పరలోకపు తండ్రియైన దేవుని ముద్దుబిడ్డ. ఆయన క్రైస్తవ, క్రైస్తవేతరులను తన క్రీస్తు శకం ద్వారా శాసిస్తున్న దేవుని జనితైక కుమారుడు లేక అద్వితీయ కుమారుడు. ఆనాడు క్రీస్తు పుట్టుక అప్పటి తరం వారికి ఆశ్చర్యం కలిగించినట్లు, పాలకుల్ని గలిబిలికి లోనుచేసినట్లు బైబిలునందు చూస్తాం. నేటికిని క్రైస్తవలోకంలో ఒక తెగవారు ఆయనను బాలయేసుగానే గుర్తించుట లోక విధితము.. అది కడు శోచనీయం. క్రైస్తవుల్లో అత్యధికులకు ఈ విషయం బాధాకరంగా కన్పిస్తుంది.. అన్పిస్తుంది. బాలయేసుగా గుర్తిస్తూ ప్రభువును కొల్చువారు బైబిలును సంపూర్ణంగా ధ్యానించవలసిన అవసరత ఎంతైనా ఉంది. ఆయన దేవుని ముద్దుబిడ్డగా లోకంలో జన్మించింది పెద్దైన తర్వాత చిందించవలసిన పరిశుద్ధ రక్తం కొరకే. ఆ రక్తమే మానవుల పాపపరిహారం కొరకై చిందించబడిన పరిశుద్ధ రక్తమని తెలియని క్రైస్తవులుండరు. 2లో

## కొత్త రూపు దాల్చనున్న 'సిమ్స్ బాప్టిస్ట్ చర్చ్'

**విజయనగరం**

విజయనగరంలోనున్న 'సిమ్స్ బాప్టిస్ట్ చర్చ్' 150 సంవత్సరాలకు చేరువవుతోంది. ఈ మధ్యే పాత భవనం స్థానంలో నూతన నిర్మాణాన్ని ప్రారంభించారు. ఎంత వేగంగా అయితే అంత వేగంగా నిర్మాణం జరపాలని, వీలైతే ఈ జూలై నెలలోనే నూతన భవనంలో ఆరాధన ప్రారంభించేట్లు సంఘస్తులు ప్రణాళికలేసారు. సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్, సంఘ పెద్దలు, కోశాధికారి రెవ.ఎం.ఎ.నాయుడు, సంఘ కాపరి రెవ.జోసఫ్ ప్రకాశ్, తదితర విశ్వాసులు ఎన్నాళ్లగానో ఈ సందర్భానికై ప్రార్థనలు చేస్తూనే ఉన్నారు. నేటికవి ఫలించి నూతన నిర్మాణానికి తోడ్పడుతున్నాయి. అతి త్వరలోనే 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్' నూతన రూపును విజయనగర వాసులు చూడబోతున్నారు.

ఆ ప్రాంతీయులు - సంఘం యెడల ఎంతో భక్తి చూపుతారు. సంఘం ముందునుంచి వెళ్తున్నప్పుడు ఓసారి నమస్కారం పెట్టి మరీ వెళ్తుంటారు. పండగలప్పుడు, ఆదివారాలప్పుడు ఆ ప్రాంతీయులు మతభేదం చూపక భక్తి శ్రద్ధలతో కానుకలు సమర్పిస్తుండుట అక్కడ మామూలు విషయమే. సంఘ నిర్మాణం కొరకు క్రైస్తవులందరు ప్రార్థించాలన్నది విశ్వాసుల కోరిక.

## జ్ఞానం పెరిగితే ..! : కందాడై రామానుజాచార్యులు



భక్తి విషయంలో జ్ఞానం పెరుగుతున్న కొలదీ దేవున్ని ఆరాధించే విధానంలో మార్పు వస్తుంది. జ్ఞానం పెరిగిన తర్వాత రామా అనిగాని, నారాయణా అనిగాని, శివా అనిగాని దేవున్ని పేరుతో పిలువం.. పూజించం. 'పరబ్రహ్మ', 'పరమాత్మ', 'పరంధాముడు' అనే పిలుస్తామని ఓ టీవీ ఛానళ్లో కందాడై రామానుజాచార్యులన్నారు.

**విశాఖలో...**

## క్రైస్తవనాయకుల సమావేశం!

'యునైటెడ్ క్రిస్టియన్ ప్రేయర్ ఫర్ ఇండియా' తరపున విశాఖలో క్రైస్తవనాయకులతో ఓ సమావేశం జరిగింది. దానికి 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్' డైరెక్టరు బిషప్ ఎం.మోహనరావు తమ క్యాంపస్‌లో ఆతిధ్యమిచ్చారు. ప్రేయర్ ఫర్ ఇండియా తరపున కెప్టెన్ జోస్ వచ్చారు.. ప్రసగించారు. ఆ ప్రసంగంలో క్రైస్తవ సంఘాలు మన దేశంలో ఏఏ ప్రాంతాల్లో ఎన్ని ఉన్నాయోనన్నది వివరించారు.

ప్రసంగిస్తున్న కెప్టెన్ జోస్ (ఎడమ), తెలుగులో తర్జుమా చేస్తున్న రెవ.నల్లా సామ్యూల్





దక్షిణ భారత దేశంలో 80 శాతం క్రైస్తవ సంఘాలు, మిషనరీలు సేవలందిస్తుంటే, ఉత్తర ఈశాన్య భారతంలో మిగతా 20 శాతం ఉన్నాయని లెక్క తేల్చారు. అందువల్ల ఆ యా రాష్ట్రాల్లో సేవ విస్తరింపబడాలంటే మన దక్షిణ భారతదేశంలో సేవలు చేస్తున్న వారి ప్రోత్సాహం ఎంతైనా అవసరమని కెప్టెన్ జోస్ అభిప్రాయపడ్డారు. ఎవరు ఎంత వరకు సహకరిస్తారు? ఏఏ ప్రాంతాలకు సువార్తికులను మీరు పంపేందుకు సహకరిస్తారు? అంటూ ఆయన అందరినీ అడిగారు. భారతదేశంలో సువార్త అందని ప్రాంతాలకు సువార్త అందేట్లు చేయాలన్నది ప్రతివారి బాధ్యతని ఆయన గుర్తుచేసారు.

కార్యక్రమంలో కెప్టెన్ జోస్ ప్రసంగాన్ని రెవ.నల్లా సామ్యూల్ తెలుగులో తర్జుమా చేసారు. బిషప్ ఎం.మోహనరావు, 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్, రెవ.మధుమనోహర్ (విజయనగరం), రెవ.ఎం.ఆర్. మోహనరావు, రెవ.రాజబాబు (విశాఖ), తదితర సేవకులు పాల్గొన్న వారిలో ఉన్నారు. కెప్టెన్ జోస్ కోరికను తీర్చేవారెందరో వేచి చూడాల్సిందే!

**ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ**

## ప్రజా సమస్యల ప్రస్తావనేది?

రెండు తెలుగు రాష్ట్రాల్లో శాసన సభా సమావేశాలు ఒకేసారి జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు సభాకార్యక్రమాలను కాస్త సజావుగానే జరుపుకుంటున్నారు. ప్రజా సమస్యలను ప్రతిపక్షాలు ప్రస్తావించగా అమాత్యులు వాటికి తగు విధంగా వివరణిస్తున్నారు. అరకొర అల్లరి తప్ప మొత్తానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రజలకు మేలుకరంగానే నడుస్తోంది. క్షమాపణలను సహితం పాలక ప్రతిపక్ష సభ్యులు ఏమాత్రం భేషజాలకు పోకుండా చెప్పుకుంటున్న వైనం ప్రజామోదంపోందుతోంది. అందులో తెలంగాణ సియం కెసియార్ చతురత కన్పడుతోందంటున్నారు విశ్లేషకులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాత్రం రణరంగాన్నే తలపింపజేస్తోంది. ఎవరేం మాట్లాడుతున్నారో వారికే అర్థం కానంత గందరగోళ పరిస్థితి కన్పడుతోంది సభలో! కొందరు సభ్యులైతే దూషణలకు దిగుతూ ఒకర్నొకరు హెచ్చరించుకునే స్థాయికి వెళ్లారు. ఎవరే అంశాన్ని ప్రస్తావించ ప్రయత్నించినా వెంటనే ఇతర సభ్యులగోల మొదలవుతోంది. ఇలానే సాగితే రాష్ట్ర ప్రజలకు మేలు జరగడం మాట అలాఉంచి, భావితరాలు కోలుకోని విధంగా రాష్ట్రం అధోగతిపాలవుతుందని అనుభవజ్ఞులు విచారం వ్యక్తపరుస్తున్నారు. అంతటా అన్నిటా రాష్ట్రం లోటులోనే ఉంది. ఈ సమయాన తనపర భేదం లేకుండా అందరూ ఏకమై సాగాల్సింది పోయి తగువులాటలకు దిగుట క్షేమంకాదు. కేంద్రం మనం ఇచ్చే నివేదికలను బట్టి అవసరమైనంత తప్పక సాయం చేస్తుంది. ఆ సాయాన్ని ఎలా రప్పించుకోవచ్చో తెలిసిన హేమాహేమీల్లాంటి రాజకీయ దిగ్గజాలు ఆంధ్ర రాష్ట్రానికి సొంతం. అందుకు బిజెపి నాయకులు సహితం కూడి వస్తున్నారు. ప్రధానమంత్రి తగిన సమయంలో తగిన విధంగా మన రాష్ట్రాన్ని ఆదుకుంటారన్నది బిజెపి వారి భరోసా. సియం చంద్రబాబు అందర్నీ కలుపుకు పోయి కేంద్రం ద్వారా రావాల్సినవి సాధించే దిశగానే పావులుకదుపుతున్నారు. ఇకపైనైనా రాష్ట్ర శాసనసభా సమావేశాల్లో పాలక ప్రతిపక్షాలు దూషణలకు దిగక, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా సామరస్యపూర్వక చర్చలు జరపాలి. అవి ఫలవంతమయ్యేట్లు కృషి చేయాలన్నది ప్రజల బలీయమైన కోరిక. ఆ కోరిక తీరేట్లు ఇరు రాష్ట్రాల క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు తమ ప్రార్థనల్లో దాన్ని గుర్తుచేసుకుంటున్నారు. ఆ ప్రార్థనా ఫలితం రాబోవు రోజుల్లో తెలుగు రాష్రాల సభానిర్వహణల్లో తప్పక కన్పడుతుందంటున్నది క్రైస్తవుల నమ్మకం. వేచి చూద్దాం!

**పిల్లలకు తల్లి అంటే ప్రేమ, తండ్రి అంటే భయం, దేవుడంటే భక్తి, గురువు అంటే గౌరవం ఉండేట్లు పెంచాలి - డా.గరికపాటి నరసింహారావు.**

## ... వెళ్లమంటున్న విశ్వాసులు, పెద్దలు!

**విశాఖలో వివాదం!**


## ... వెళ్లనంటున్న కాపరి !!

విశాఖలో బాప్టిస్టులకు తల్లి సంఘంగా పిలువబడే సంఘం రుద్రవారి వీధిలోనున్న ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి. ఇప్పుడా సంఘంలో కాపరి విషయంలో 'వివాదం' రేగింది. సంఘ పెద్దలు, విశ్వాసులు కాపరి డి.జాన్ మార్పును కోరుతున్నారు. అది వివాదానికి దారి తీసింది. వివాదానికి కారణంగా సంఘం భావించే కాపరి డి.జాన్ గత ఎనిమిదేండ్లగా ఇక్కడే పనిచేస్తున్నారు. సంఘానికి చెందిన క్వార్టరులోనే నివాసముంటున్నారు. సంఘాల్లో పనిచేస్తున్న కాపర్లను ట్రాన్స్‌ఫర్లు చేయుట, లేదా రెండు నెలల ముందే నోటీసు ఇచ్చి మరో కాపరికి ఆ ఉద్యోగాన్ని ఇచ్చుట అందరికీ తెలిసిన సంగతే. కాపర్లు జీతానికి పనిచేస్తారు.. తమకు ఆ పని నచ్చకున్నా.. లేక, సంఘస్తులకు తాము నచ్చకున్నా వారికున్న పద్దతులను బట్టి ఇరుపక్షాలవారు నోటీసులిచ్చుకుంటారు. మరో చోటికెళ్తుంటారు కాపర్లు.

ప్రస్తుతం ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ సంఘ పెద్దలు, విశ్వాసులు కాపరి ఉద్యోగానికి మరోకరిని నియమించుకోవాలని భావిస్తున్నారు. ఆ సంగతిని కాపరికి తెలపగా, ఆయన ససేమిరా వెళ్లనంటున్నారని తెలుస్తోంది. దీన్ని సంఘాల్లో చాలామంది తప్పుపడుతున్నారు. ఉద్యోగాన్ని చేసుకునే కాపర్లు సంఘానికి యజమానులు కారని.. జీతగాళ్లని తెలుసుకోవాలంటున్నారు. ఈ రోజు ఇక్కడ, రేపు ఇంతకు మించిన జీతంతో అవకాశమొస్తే మరో చోటికి కాపరి వెళ్లిపోతారు. అప్పుడు విశ్వాసులు ఆ కాపరిని ఆపలేరు. ఆపి బలవంతంగా 'దేవుని వాక్యం' చెప్పించుకోలేరన్నది అనేకులకు తెలిసిన సంగతే.

దేవుని గురించి అందరికీ చెప్పే కాపర్లే సంఘస్తులతో గొడవలకు దిగితే ఎలా? ఇతరులు ఏమనుకుంటారోనన్నది ఆలోచించాలిగా అంటున్నారు విశ్వాసులు. అనవసర వివాదాలకు వెళ్లే వారివల్లే ఆ యా సంఘాలు ఎదుటివారి దగ్గర చులకనైపోతున్నాయన్నది క్రైస్తవనాయకులు ఎల్లప్పుడూ చెబుతుంటారు. సంఘాల్లో కాపర్లు విశ్వాసులకు మాదిరిగా ఉండాలి. దేవుని గురించి చెప్పేవారిగానే ఉంటే చాలదు. ఇటువంటి సంఘాల్లో ఉద్యోగాలు శాశ్వతాలు కావు. ఆ యా సంఘ నియమాల్ని బట్టి ఆ యా ఉద్యోగాలు కాపర్లు చేస్తారు.. అందుకు జీతభత్యాలు తీసుకుంటుంటారు. తదుపరి సంవత్సరాల్లో వారి వారి ఇష్టాఇష్టాలను బట్టి సంఘములలో కాపర్ల మార్పు చేర్పులుంటుంటాయి. దీన్ని వివాదం చేస్తూ వీధిన పడడం, అందుకు కాపరి కారణమవడం విశాఖలో చర్చనీయాంశమైంది. కాపర్లు ఇలాంటి వివాదాలకు కారణమైతే అట్టి వారికి మరోచోట ఉద్యోగం లభించుట కష్టమేనంటున్నారు. 'కాపర్ల చేయి దీవించడానికే ఎత్తాలి గాని, వివాదాలకు కాదన్నది' అనుభవజ్ఞులైన విశ్వాసుల మాట. సంఘ వివాదం తీర్చుటకు ఇతరులను ఆశ్రయించాల్సి రావడం బైబిలు బోధకు వ్యతిరేకం. ఇది విశ్వాసులకు పూర్తిగా తెలిసినా తెలియకున్నా.. కాపర్లకు మాత్రం తెలిసితీరాలంటున్నారు బైబిల్లో పట్టున్నవారు మరియు విశాఖ సంఘాల కాపర్లనేకులు. ఏం జరగనుందో, ఈ వివాదమెలా పరిష్కారమౌతుందోనన్న ఉత్కంఠ సంఘస్తుల్లో నెలకొంది. కాపరి డి.జాన్ ఏ నిర్ణయం తీసుకోనున్నారో.. సంఘాలకు ఎలాంటి మాదిరి చూపనున్నారో వేచి చూడాల్సిందే!

(మొదటి పేజీ తరువాయి) కాబట్టి ఆయన బాలయేసుగా చేయని కార్యం యూదుల ఆచార నియమం ప్రకారం తన యవ్వన కాలమందు అనగా 30 సంవత్సరముల నిండిన తర్వాత చేసారని, లోకానికి విముక్తి కలిగించారని లేఖనాలను బట్టి చెప్తుంటాం. యవ్వన ప్రాయంలో యేసు చేసిన కార్యాలే నేడు లోకాన ఘనంగా ప్రకటింపబడుతున్నాయి. అందును బట్టియైనా బాలయేసునే నేటికిని కొలుచువారు ఆలోచించాలి. యేసు పుట్టిన దగ్గరనుండి మరణాన్ని జయించి తిరిగి లేచి చేసిన కార్యాలవరకును క్రైస్తవులందరూ ఘనపరుస్తూ ప్రకటించవలసినదే.




బాలుడైన యేసునే కొలుస్తామనిగాని, యవ్వనస్థుడైన యేసు చేసిన క్రియల్నే తెలియజేస్తామని గాని, విభజించి బోధించువారెవరైనా లేఖనాల పట్ల అవగాహన లేనివారే. దేవుని ముద్దుబిడ్డగా యేసు లోకంలో జన్మించగానే జరిగిన కార్యాలను వివేచిస్తూ సాగుదాం...యేసు పుట్టుకకు ముందే దేవదూత మరియతో భయపడకుము దేవుని వలన నీవు కృప పొందితివి. **'ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అనుపేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.'**

పై లేఖనం యేసు జననానికి ముందే తల్లియైన మరియకు దేవుడు తనదూత ద్వారా తెలియజేసినట్లు లూకా సువార్త 1 అధ్యాయం 30 నుండి 32 వ వచనాల వరకు చూస్తాం.అంతటి ఆధిక్యత కన్నెవయసునందే పొంది దేవుని సంకల్పాన్ని మానవుల పట్ల నెరవేర్చిన మరియ ఎంతటి ధన్యురాలోకదా. అట్టి ధన్యత ఈ లోకంలో ఆమెకు మాత్రమే దక్కినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. ఇది చరిత్ర సత్యంగా గుర్తించబడుతోంది. యేసుక్రీస్తు లేని చరిత్రను వ్రాయుట ఎవ్వరి తరం ఆలోచించండి. అలా ఎవరైనా వ్రాయుటకు పూనుకొన్నా అది తలాతోకా లేని చరిత్రగానే లోకంలో గుర్తించబడుతుందని విజ్ఞులైన వారి అభిప్రాయం. ఆలోచిస్తే ఆ మాట సత్యదూరంకానేకాదు అన్పిస్తుంది. ఆనాడు మరియకు జన్మించిన ఆ ముద్దబిడ్డను గూర్చి దూత ఇంకనూ తెలియజేస్తూ...

**పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును. గనుక పుట్టబోవు శిశువు 'పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును'.** ★

నిజమేకదా! నాటినుండి నేటివరకే కాదు మరేనాటికైనా ఆయన దేవుని అద్వితీయ కుమారునిగానే లోకాన గుర్తించబడతారని క్రైస్తవులు తలంచుట తప్పుకాదు. మరియ బంధువురాలగు ఎలీసబెతు అను అమెకును గర్భము కలిగి ఉండగా ఒకనాడు మరియ ఆమెను దర్శించుటకు వెళ్ళెను.

**ఎలీసబెతు మరియ యొక్క వందన వచనము వినగానే ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను... ఇదిగో నీ శుభవచనము నా చెవినిపడగానే నా గర్భములోని శిశువు 'ఆనందముతో' గంతులు వేసెను.** ★

పై వచనాల్లో మనకొక ఆశ్చర్యకర సంగతి ఆలోచిస్తే అవగతమవుతుంది. అదేదనగా బిడ్డ కదలికలేవైనా తల్లి గుర్తించగలుగుట సహజమే. కాని ఆ బిడ్డ ఆనందంతో గెంతులు వేసిందా లేక విషాదంతో గెంతులు వేసిందా అని ఏ తల్లియు చెప్పలేదు. బైబిల్లో నాడే ఆ విధంగా వ్రాయబడింది. అది ఇప్పటి మనతరం వారికి అమితాశ్చర్యం కలిగించాలి. గర్భస్థ శిశువుకు సుఖదు:ఖాల హావభావా లుంటాయని నేడున్న టెక్నాలజీ కనిపెట్టకపోతే మనకి ఇప్పటికిని ఈ విషయం తెలియకపోవును. కానీ బైబిలునందు ఆనాడే గర్భస్థ శిశువు ఆనందంతో గెంతులు వేసిందని వ్రాయబడింది. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం. గర్భస్థ శిశువు సంగతి సర్వోన్నతుడైన దేవుడికి తెలుస్తుందని ఆస్తికులెవరైనా నమ్ముతారు. కాబట్టి దేవునికి తెలిసిన సంగతే తన కిష్టులైన ప్రవక్తలచే నాడలా వ్రాయించారు. అదే నేడు బైబిల్లో మనం చదువుతున్నాము. అందును బట్టి బైబిలు దేవుని ప్రేరణచే వ్రాయబడిన దైవ గ్రంథమని నమ్ముట ఆశీర్వాదకారణం కాగలదు. ఇటువంటి వెన్నో శాస్త్రీయ ఆధారాలను బైబిలుతో సరిపోలుస్తూ ఎందరో బైబిలు పండితులు లోకాన ప్రకటిస్తున్నారు.

అనాడు జరిగిన మరియొక సంఘటన....

**ఆ దినములలో సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని కైసరౌగుస్తు వలన ఆజ్ఞ ఆయెను..... జరిగిన మొదటి ప్రజాసంఖ్య.** ★

ఆనాటి జనాభా లెక్కలు ఎంతో సత్యమైనవని చరిత్రకారులు అభిప్రాయబడుతున్నారు. జనాభా లెక్కలన్నవి ఏనాటినుండో కలవని బైబిలు చెప్తూ చరిత్రను ప్రకటిస్తుంది. దాన్నిబట్టైనా బైబిలును నమ్మాలిగా! ఇలా ఆలోచిస్తే అటువంటివెన్నో సంగతులు మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని 'ముద్దు బిడ్డ'గా లోకాన జన్మించునపుడు జరిగినట్లు కనబడ్తాయి. వాటినీ చూద్దాం...

**ఆదేశములో కొందరు గొర్రెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా.... దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.** ★

పై లేఖనం ఆయనను క్రీస్తుగా అనగా అభిషిక్తునిగా తెలియజేస్తుంది.ఆయన పుట్టిన తోడనే అభిషేకించ బడినవారు. దేవుని కార్యాలు సంపూర్ణంగా నెరవేర్చుటకు దేవునిచే అభిషేకించబడి దైవ కుమారునిగా ఈ లోకానికి వచ్చినారన్న సత్యాన్ని తెలియజేస్తుంది ఆ వాక్యం. ఈ విషయం లూకా సువార్త రెండవ అధ్యాయం 8 మరియు 11 వచనాల్లో చూస్తాం. దేవుని 'ముద్దుబిడ్డ'ను గూర్చి పరలోక సైన్యము...

**సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనందరికి భూమిమీద సమాధానమును కలుగు గాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను.** ★

దేవుని దూతతో సహా పరలోక సైన్యమంతయు లోకానికి పై వాక్య భావాన్ని సంతోషంతో తెలియజేసారు. ఆయనవల్లే ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగుతుందని ప్రకటించబడింది. ఆనాడు అటువంటి వాగ్దానం పొంది నేడు ఆయన వారుగా పిలువబడుతున్న క్రైస్తవులెందరో భూమిపై సమాధానంతో జీవిస్తున్నారు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చియు ఆయన వలన మనుష్యులకు కలుగు 'రక్షణ' గూర్చియు ప్రకటిస్తున్నారు. ఆయనను నమ్మి అనుసరించువారికి సమాధానమును వస్తుందంటే కారణం ఆయన సమాధాన కర్తయగు అధిపతి.ఈ విషయాన్ని యేసు పుట్టుకకు సుమారు 750 సం॥లకు పూర్వమే దేవుని ప్రవక్తయైన యెషయా ద్వారా లోకానికి దేవుడు తెలియజేసారు. పుట్టిన తర్వాత తన దూతనంపి లోకానికి సమాధానము ఆయనే ఇవ్వగలరని ప్రత్యక్షపరిచిందీ దేవుడే. యేసు జన్మించిన ఎనిమిదవ రోజునే భూమిపై సమాధానం పొందిన తొలిమానవుడు సుమెయోను. ఆనాటినుండి మొదలైన సమాధానమిచ్చు ప్రక్రియ నేటివరకే కాదుగాని యుగాంతం వరకు అప్రతిహతంగా కొనసాగుతుందని క్రైస్తవులు నమ్ముతూ ప్రకటిస్తున్నారు.

**యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. అతడు నీతిమంతుడును భక్తిపరుడునైయుండి ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను. అతడు 'ప్రభువుయొక్క క్రీస్తుని' చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను; ఆత్మవశుడై అతడు దేవాలయములోకి వచ్చెను... తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోకి తీసికొని వచ్చినప్పుడు అతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు ఇట్లనెను – నాథా యిప్పుడు నీ మాట చొప్పున 'సమాధానముతో' నీ దాసుని పోనిచ్చుచున్నావు.** ★

శిశువైన యేసు లోకాన అవతరించుటకు గల కారణం సుమెయోనను ఆ మనుష్యునిచే దేవుడు బయల్పరచాడు. ఆ కారణమేమిటో కూడా చూద్దాం.

**అన్యజనులకు నిన్ను (దేవునిని) బయలుపరుచుటకు 'వెలుగుగాను' నీ ప్రజలైన ఇశ్రాయేలుకు 'మహిమగాను' నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని.** ★

ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో ఆనాడు వ్రాయబడిన ఆ లేఖనం ఎంతగా నెరవేరిందో నేడు 'మనకన్నులకు' సుస్పష్టంగా కనబడుతుంది. లేఖనం ప్రకారం నేడు ఎందరో దుర్మార్గులు, ఫ్యాక్షనిస్టులు, హంతకులు, మరనేక రకాల నేరగాళ్లే గాక కష్టాలు, కన్నీళ్ళతో బ్రతికిన వాళ్లెందరో ప్రభువైన యేసుక్రీస్తుని నమ్మి, ఆయన మార్గాన్ని అనుసరిస్తూ లోకాన శాంతికాముకులుగాను, ఆయనిచ్చు సమాధానంతోను జీవిస్తున్నట్లు కనబడనిదెవ్వరికి? ఆలోచించండి!

మానవ మనసుల్ని అత్యధికంగా ప్రభావితం చేసి తనవైపు మరల్చుకొన్న మహావ్యక్తి.. దేవుని శక్తి యేసుక్రీస్తు. ఈ విషయాన్నే క్రైస్తవులు లోకానికి సువార్తగా తెలియజేస్తుంటారు.

ఆ రక్షణ సువార్త విన్నవారనేకులు క్రీస్తువారుగా మారుతున్నారు. తమ బ్రతుకులను చక్కదిద్దుకొనుటకు తమ హృదయాలను క్రీస్తుకు అంకితం చేస్తున్నారు. తమ మనస్సులను మార్చి సంతోష సమాధానాలను అనుగ్రహించిన యేసుక్రీస్తును ఆనందంతో మరి ఘనంగా ప్రకటిస్తున్నారు. అనేకులను ఆలోచింపజేస్తున్నారు.

దేవుని 'ముద్దుబిడ్డ'గా జన్మించిన యేసుని అప్పటి దినాల్లోనే దేవుడు మరనేక రకాలుగా ఘనపరిచి లోకం తెలుసుకొనుటకు వ్రాయించి ఉంచారు. ఆ రచనలే నేడు బైబిల్ రూపాన ప్రతి క్రైస్తవుని దగ్గర కనబడుతున్నాయి. యేసు జన్మించిన దేశానికి తూర్పుదేశాన ఉన్న జ్ఞానులు ఆయన గుర్తెరిగి, ఆయనను చూచుటకు వచ్చారని వ్రాయబడింది. వారు ఈ లోకపు జ్ఞానులు. యేసుక్రీస్తు దేవుని జ్ఞానమై యున్నారు. వారు ఈ లోకపు జ్ఞానులు కాబట్టే... యూదుల రాజు పుట్టాడని గ్రహించి యెరూషలేముకు వచ్చి...

**యూదులరాజుగా పుట్టినవాడెక్కడున్నాడు? తూర్పు దిక్కున మేము 'ఆయన నక్షత్రము చూచి' ఆయనను పూజింపవచ్చితిమని చెప్పిరి.** ★

ప్రియులారా జ్ఞానులు నక్షత్ర రాశులను అంచనా అయితే వేయగలిగారు గాని ఆయన ఎక్కడ పుట్టారో, ఎప్పుడు పుడతారోయని కచ్చితంగా తెలుసు కోలేకపోయారు. రాజుగా పుద్తాడని మాత్రం గుర్తించ గలిగారు.రాజు ఎవరైనా రాజమహల్లోనే పుద్తారనే అమాయకపు ఆలోచనతో రాజు వద్దకు వెళ్లి అడిగారు. ఈ లోకజ్ఞానులు దేవుని సృష్టియైన నక్షత్రం సంగతి వివేచించగలిగారే గానీ సృష్టికర్తయైన దేవుని సంగతి వివేచించుటలో విఫలమైపోయినట్లు లేఖనాలు చెప్తున్నాయి. నిజమే కదా నేడు కూడా లోకాన ఆలాగుననే జరుగుతోంది. తుపాను హెచ్చరికలు, సునామీ హెచ్చరికలు, భూకంప సూచనలు, అగ్నిపర్వతాలు ఎగజిమ్ముటను వివేచిస్తూ జాగ్రత్తలు ప్రకటించుట చూస్తున్నాం. భవిష్యత్తు చెబుతామంటూ ఏవేవో చెప్పుకుంటూ తమ పబ్బం గడుపుకొనేవారిని మనమెరుగుదుము. సృష్టికి మూలమైన సృష్టికర్తను గూర్చి అత్యధికులు ఆలోచించినట్లు కనబడలేదన్నది సత్యదూరం కాదు. ఇటువంటి విషయాల్లో అనేకులు రాబోవు వాటిని ఎరుగుటకే అధికంగా ఆలోచిస్తారే గాని మూలాన్ని కచ్చితంగా అంచనా వేయకపోవుట నేడు మనం చూస్తున్నాం. ఆనాటి జ్ఞానులు కూడా రాజు పుట్టాడని నక్షత్రాన్ని బట్టి లెక్కలు గట్టారు. రాజులెవరైనా రాజమందిరాల్లోనే పుద్తారనే అతి సామాన్యమైన ఆలోచనతో వెళ్లి రాజునడిగారు. యేసుపుట్టిన తరువాత జ్ఞానులు వచ్చి రాజునడిగిన వెంటనే రాజుతో పాటు యెరూషలేము వాసులందరును కలవరపడినట్లు లేఖనాల్లో చూస్తాం. రాజైన హేరోదు ప్రధాన యాజకులను, శాస్త్రులను పిలిచి క్రీస్తు అనబడిన యేసు ఎక్కడ పుట్టునని అడిగెను. ఆలాగునే జ్ఞానులను పిలిచి నక్షత్రం వారికి కనబడిన సమయం ఖచ్చితంగా తెలిసికొనెను. రాజైన హేరోదు తన రాజ్యాధికారం పోతుందేమోనని భయపడినట్లు మనం గ్రహించవచ్చు. ఎందుకంటే పుట్టిన శిశువు యూదుల రాజుగా పిలువబడ్డారు. యేసు పుట్టుకను గూర్చి ఇలా మనం ఆలోచిస్తున్న కొలదీ అనేక సంగతులు తెలుస్తుంటాయి. అందుకు దైవ జ్ఞానం గల బైబిలును నిత్యము పరిశోధించాలి.. ధ్యానించాలి. అట్టివారిని దేవుడు మహిమ పరుస్తు ఘనపరుస్తారు. అట్టి ఘనతకు పాత్రులవలంటే నిత్యం బైబిలు చదివి గ్రహించుట తప్పనిసరి.మహా ఘనుడైన దేవుని సమస్థలోకంలోనున్న అందరికి సులువుగా తెలియజేయుటే బైబిలు ఘనత. బైబిలును చదువుట చదువకపోవుట మీ ఇష్టం. ఇంకను కొన్ని సంగతులు చూస్తూ సాగుదాం. దేవుని 'ముద్దుబిడ్డ' 'పశువులపాక'లో పుట్టినట్లు అత్యధికులు నేటివరకు బోధిస్తూనే ఉన్నారు. లేఖనాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆయన 'పశువుల పాక'లోపుట్టినట్లు కనబడదు. సత్రములో వారికి చోటులేనందున 'పశువులతొట్టె'లో యేసును పరుండబెట్టినట్లు వ్రాయబడింది. యేసు తల్లిదండ్రులు యెరూషలేముకు వచ్చినపుడు ఆమె ప్రసవదినాలు నిండినాయి అని వ్రాయబడింది. తొలిచూలు 'కుమారుని కని' అని వ్రాయబడింది. యెరూషలేములో మాత్రం కన్నారని గ్రహించవచ్చు. ఏదైనా కొత్త ఊరికి వెళ్లినవారు సత్రంలో (లాడ్జిలో) దిగుట కద్దు. ఆనాటి సత్రాలు మనుష్యులకేగాక వారి వాహనాలైన పశువులకు కూడా చోటుండునట్లు నిర్మించబడేవని లేఖనాన్ని బట్టి గ్రహించాలి. ఆ విధంగా పశువులకు ఏర్పాటు చేయబడ్డ దగ్గర బిడ్డను పరుండబెట్టినట్లు లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. అందువల్ల మన ప్రభువైన యేసుక్రీస్తు 'పశువులపాక'లో పుట్టలేదని, పరుండబెట్టుటకు పశువుల తొట్టెను యేసు తల్లిదండ్రులు వాడుకొన్నారని గ్రహించుట అవశ్యం. ఆ తరువాత కొన్నాళ్లకు జ్ఞానులు శిశువును వెదకుతూ నక్షత్ర సహాయంతో ఇంటిలోనికి వచ్చి ప్రభువును ఘనపరిచినట్లు చూడగలం. వారర్పించిన కానుకలు చూస్తే 'బంగారము' గొప్పదనానికి రాజరికానికి గుర్తు. 'సాంబ్రాణి' ఆయన యాజకత్వానికి గుర్తు. 'బోళము' సర్వలోకుల పాప పరిహారానికై ఆయన చేయబోవు శిలువ మరణానికి, శ్రమలకు సాదృశ్యంగా కనబడుతుంది. పరలోకపు తండ్రియైన దేవుని ప్రణాళిక ఎంత కచ్చితత్వంతో ఉందో లేఖనాలను గ్రహిస్తుంటే తెలుస్తుంది. వివేచిస్తే అవి మన కన్నులకు ఆశ్చర్యం కలిగిస్తాయి. దేవుడు తన ప్రియ కుమారుని లోకానికి పంపుటలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో చూస్తేనే ఆశ్చర్యం అనిపిస్తుంది.

ప్రియులారా! దేవుడు యేసుని ఎలా లోకానికి పంపారో ఆలాగుననే మనల్ని కూడా అనేక జాగ్రత్తలతో లోకానికి పంపారని, పుట్టబోవు మన తరువాత తరంవారందరిని పంపుతున్నారని గ్రహించుకుందాం. ఎందుకంటే 'సర్వలోకం'లో గల వారందరును ఆయనకు 'ముద్దుబిడ్డలే' సుమా! ఆయనకు ఏ పక్షపాతము లేదని లేఖనం సాక్ష్యమిస్తుంది.

రాజైన హేరోదు 'ముద్దుబిడ్డ'యైన యేసును చంపించవలెనని వెదకుతున్న కారణాన దేవుడు తన దూతచే తల్లిదండ్రులతో సహా యేసును ఐగుప్తునకు పంపి రక్షించెనని చదువుతున్నాం. జ్ఞానులు చెప్పినట్లు హేరోదు రాజుకు యేసు కనబడకపోయినందువల్ల రెండు సంవత్సరములకు లోపు పిల్లలెందర్నో చంపించాడు. యేసు అక్కడ లేకపోవుట దేవుని సంకల్పం. ప్రభువైన యేసుక్రీస్తు దేవుని సంరక్షణలో ఉంటూ ఆయన 'ముద్దుబిడ్డ'గా జీవించి బాల్యం నుండి యవ్వనం వరకు తన తండ్రియు, మన తండ్రియునైన పరలోకపు దేవుని ప్రతీ సంకల్పాన్ని మానవుల పట్ల సంపూర్ణంగా నెరవేర్చినట్లు గ్రహిస్తున్నాం. అందువలనే ఆయన లోకంలో అందరికంటే ఉన్నతుడై నేడు లోకాన అందరిచే శకపురుషునిగా గుర్తించబడుటయే గాక అత్యధికులచే పూజింపబడుతున్నారు.

మనం, మన పిల్లలు ఆ విధంగానే దైవచిత్తానుసారంగా లేఖనాలను ఘనపరుస్తూ జీవిస్తే మన కుటుంబాలు ఆశీర్వదింపబడతాయనుటలో ఎటువంటి సందేహము ఉండరాదు. ఎందుకంటే ఇదే వివరణ మొదటిలో లూకా సువార్త 2:32లో వ్రాయబడినట్లు పరలోకపు తండ్రిని బయల్పరచుటకు యేసుక్రీస్తు వచ్చారు. దేవుని గూర్చి అంతవరకు ఉన్న లోకస్తుల ఆలోచనకు భిన్నంగా బయల్పరచారు. ఆద్వితీయ దేవుని గూర్చి అయన 'ముద్దుబిడ్డ'గా, అద్వితీయ కుమారునిగా వచ్చిన మన ప్రభువైన యేసు బయల్పరచినట్లు వేరెవ్వరు దేవుని లోకానికి బయల్పరచకపోవుట విశేషం. ఇందును గూర్చి ఒక లేఖనం అనాడే వ్రాయబడింది.

**సత్యవంతుడైన వానిని (దేవునిని) ఎరుగవలెనని దేవుని కుమారుడు (యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమను గ్రహించియున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము.** ★

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోళికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇందుకు భిన్నంగా చాలామంది ఇతరుల గ్రంథాలు, విశ్వాసుల జోలికెళ్తూ వివాదాలకు కారణమౌతున్నారన్నది వింటున్నాం. ఇది లేఖన వ్యతిరేకమన్నది బైబిల్లో పట్టున్నవారిమాట. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మీరు వ్రాసిందాన్నిబట్టి మరింత వివరణ తదుపరి పేపర్లలో ఇస్తాం. -ఎడిటర్**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# దేవుని వాక్యం కోసం పోరాటం..!

**క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు 'వారందరు' హింస పొందుదురు. అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు. ★**

క్రీసుయేసునందు సద్భక్తి ఉన్నవారి బ్రదుకులెలా ఉంటాయోనన్నది పై వాక్యం కచ్చితంగా తెలిపింది. మోసగళ్ల బోధల్లో ఏమేమి చెబుతారో, ఎలా మభ్యపెడతారో నేడు నేను మీకు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. క్రైస్తవ టివి చానళ్లు చూసినా, బహిరంగ సభలకెళ్లినా విశ్వాసుల్ని బురిడీ కొట్టించే మాటల గారడీలు ..విన్పిస్తాయి.. కన్పిస్తాయి. హింస పొందడం నేరమన్నట్లు చెబుతారు. శోధన సహించువాడు ధన్యుడంటుంది లేఖనం. మీకు శోధనలే రావు అంటారు మాటల మాంత్రికులు. వీళ్ల బోధలే నిజాలైతే యేసు, ఆయన శిష్యులు వీరనుకునే ఆశీర్వాదాల్ని పొందని శాపగ్రస్తులా? ఆలోచించాలి! ప్రతి వారికి ఈ లోకాన హాయిగా బ్రతికేయాలనే ఉంటుందన్నది ఎవరు కాదనగలరు. దాన్నే డబ్బు చేసుకునేందుకు క్రైస్తవ బోధకులూ వాడుకొనుట హేయమైన సంగతి. కలిగియున్న వాటితోనే సంతృప్తిగా బ్రతకడమెలాగో నేర్పాల్సిన బోధకులు – విశ్వాసుల్ని ఆశల పల్లకీల్లో ఊరేగిస్తూ, ఊహల్లో విహరింపజేయుట మోసకరం. మోసగాళ్లు అంతకంతకు చెడిపోతారంటుంది వాక్యం. ఇలా అనేక సంగతుల మధ్య వాక్యాన్ని సరిగా విభజించి చదివి గ్రహింపని వారందరూ మోసపోతున్నారని ప్రతి ప్రాంతంలోను వింటున్నాం. ఎవరూ మోసపోరాదన్న ఓ సదాశయంతోనే 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ అట్టి మోసగాళ్ల దుర్బోధలపై పోరాటం చేస్తూనే ఉంది. చేస్తూనే ఉంటుంది. అందుకు మాకున్న బలం దేవుని వాక్యమే.

**పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను. ★**

తన బోధపై మోసగాళ్లు దండెత్తి, తమకనుకూలంగా దాన్ని మలచుకొని అనేకులను మోసగిస్తారని ఎరిగిన దేవుడు బోధకోసం పోరాడాల్సి ఉంటుందని పై వాక్యాన్ని నాడే వ్రాయించారు. నేటికీ అదే జరుగుతుంది.. జరుగుతూనే ఉంటుంది. అందుకే ప్రభువు – 'సమస్త జనులను శిష్యులుగా చేయుడి' అన్నారు. సమస్త జనులు శిష్యులైతే ఇక మిగిలిందెవరు? విశ్వాసులకు చోటెక్కడ? ఆలోచించాలి! శిష్యుల్నే ఎందుకు కోరుకున్నారు. తమ గురువైన యేసు చెప్పిన బోధకోసం పోరాడాలంటే వారు శిష్యులే అయ్యుండాలి కాబట్టి. లేకుంటే ఎలా పోరాడగలరు? 'క్రైస్తవనాడు' పాఠకులందరు యేసుక్రీస్తుకు శిష్యులుగా మారాలన్నదే మా బలమైన కోరిక. అప్పుడే దేవుని వాక్యం కోసం మరింత ఉధృతంగా పోరాటం చేయగలం. దుర్బోధకుల ఆట కట్టించగలం. దేవుని చిత్తాన్ని ఈ లోకాన నెరవేర్చగలం. ఆ నెరవేర్పులో మనకు అన్ని విధాలా సహకరిస్తున్న 'తండ్రీకుమారులైన' దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రము చెల్లిస్తున్నా.



"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి" ★

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం



బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

ఈ శీర్షికలో ఎన్నో జ్ఞానయుక్తమైన సంగతులు మీరు గ్రహించి ఉంటారని తలుస్తున్నాం.

మానవుని ఆలోచనలన్ని ఒకశాతం అయితే దేవుడు ఆలోచనలన్ని దానికి వంద రెట్లు అధికం. ఎందుకంటే మానవుడు దేవుడు సృష్టించిన సృష్టిని పరిశోధిస్తున్నాడు కాబట్టి, దేవుడు సృష్టిస్తేనే కదా మానవుని పరిశోధనలైన పరిశీలనలైనా. భూమిని గూర్చి మానవుడు తెలుసుకున్నది ఒక్క శాతమైతే దేవుడు తన "దివ్యజ్ఞాన గ్రంథమైన బైబిల్‌లో వందశాతం వ్రాయించారు. భూమి పండుతుంది అని అంటున్నారు ఎలా పండుతుంది? ఎందుకు పండుతుంది? ఎప్పుడు పండుతుంది? ఇలాంటి ఆలోచనలు శాస్త్రవేత్తలకురావు. ఒకవేళ వచ్చినా అది ప్రకృతి ధర్మం అని అంటారు. మనకైతే (క్రైస్తవులకైతే) దేవుడు ఆశ్యర్యకరమైన అంశాలు గల "66" చిన్న చిన్న పుస్తకముల సంకలనాలు ఒకే ఒక చక్కనైన గ్రంథంగా మన దగ్గర ఉంచారు. దేవుడు తన ఉద్దేశ్యాన్ని ఆ గ్రంథంలో ఉంచి మనలను తెలుసుకొమ్మని చెప్పారు.

భూమి పండేది మనకోసమేనని మునుపటి సంచికలో చదివారు. గాని భూమిని ఇప్పటి కాలంలో చూచినట్లయితే పండకపోవటం దానివల్ల ఎంతోమంది రైతులు చనిపోవటం మనం వార్తాపత్రికల్లోనూ, టి.వి.ల్లోనూ చూస్తున్నాం. దేవుడు భూమికి సారం ఇచ్చారు కదా మరి పండుటలేదేమని మనం ఒకసారి ఆలోచిస్తే దానికి కారణం మనమేనని తెలుస్తుంది. దేవుడు భూమిని శపించి ఎప్పటినుండి పండదని చెప్తున్నారోనని బైబిల్‌ను చూస్తే....

**అది ముండ్ల తుప్పను గచ్చ పొదలను నీకు మొలిపించును.★**

ఆదిలోనే దేవుని శాపాన్ని పరోక్షంగా మనిషి పొందేశాడు. ఆదాము, దేవుడు చెప్పిన మాటను వినకపోవుట వలనే శాపం వచ్చిందని మనకు అర్థమవుతుంది. మొదటిలోనే తప్పు జరిగింది. మరి ఇప్పుడు దేవుడు మాట వినకపోవుట వలననే కదా సారవంతమైన భూమి కూడా నిస్సారం అవుతుంది. మనం చేసిన తప్పుకి దేవుడు భూమికి శిక్షవేశారు. ఎందుకంటే మనం బ్రతుకుతుంది భూమి మీదే కాబట్టి. భూమి తన సారాన్ని మరలా పొందుతుందా అని ఆలోచిస్తే... మానవులకొచ్చే ప్రతి సందేహానికి దేవుడు చెప్పిన మాటగా ప్రతి విషయానికి బైబిల్‌లోనే పరిష్కారం ఉంటుందనుట అతిశయోక్తి కాదు.

**మీరు నా(దేవుని) కట్టడలను బట్టి నడుచుకొని నా ఆజ్ఞలను ఆచరించి వాటిని అనుసరించి ప్రవర్తించిన యెడల 'మీ' వర్షాకాలములలో మీకు వర్షమిచ్చెదను. 'మీ' భూమి పంటలనిచ్చును. 'మీ' పొలముల చెట్లు ఫలించును. ★**

మనం ఆయన కట్టడలను బట్టి నడిచి ఆయన ఆజ్ఞలను పాటిస్తే అప్పుడు మనదనుకునే భూమి పండుతుంది, వర్షం వర్షిస్తుంది.

**ప్రజలందరు నిన్ను స్తుతించుదురు గాక అప్పుడు భూమి దాని ఫలములిచ్చును. ★**

పై వాక్యము దేవుడు ఎంతో బాధతో వ్రాయించిన వాక్యముగా మనకు కనబడుతుంది. ఎందుకంటే ఏ తండ్రైనా కొడుకు చేయి దాటిపోతుంటే తప్పనిసరిగా ఎంతో బాధతో "నువ్వు ముందు నా మాట విను అప్పుడు నీకు అన్నం పెడతాను" అని కోపంతో అంటారు. మరి దేవుడు కూడా విసిగిపోయి. తన ప్రవక్త నోట నుండి పలికిన మాట ఇది.

ప్రజలు స్తుతిస్తేనే భూమి పండుతుందని దేవుడు చెప్తున్నారు. దీనికి కారణం మనం దేవుని స్తుతించకపోవుటయే! దేవునికి ఒక గంట ఇస్తే మిగిలిన '23' గంటలు మన అవసరాలకే వాడుతున్నాం. దేవునికి ఒక గంట ప్రత్యేకంగా కేటాయించమని దేవుడు ఎక్కడా చెప్పలేదు. దివారాత్రులు ధ్యానించమన్నారు. ఆలోచించండి! ఆచరించండి! పత్రిక కొరకు ప్రార్థించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB1111396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Call : 8885362270

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU, 18-441/5
Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili,
Old dairy farm (Po), Visakhapatnam - 530 040.
A.P., INDIA. Call : 9346960601 / 9490266640

christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

# యేసుక్రీస్తు సిలువ సందేశం'



బిషప్ ఎం.ఎ.పాల్

మనము యేసు, సిలువ సందేశం యొక్క ప్రాముఖ్యత గుర్తిం చడం చాలా అవసరం. ఈ సందేశాన్ని క్రైస్తవ సంఘంలో విశ్వాసులుగా పిలువ బడిన వారిలో అనేకమంది పలుమార్లు వింటూ....న్నారు, ధ్యానిస్తున్నారు. అయినప్పటికీ క్రీస్తు మరణ పున:రుత్థానముల యొక్క ఐక్యతను అనుభవించలేని స్థితిలో ఉన్నారు. సిలువపై క్రీస్తు పలికిన మాటలు అనేకమంది వింటూ ఉంటారు. మరి కొందరు వాటిని పలుకుతూ ఉంటారు. కాని, వారి వ్యక్తిగత జీవితాలలో వాటిని అన్వయించుకోని స్థితిలో ఉన్నారు. రోమీయులకు వ్రాసిన పత్రిక 6వ అధ్యాయములో క్రీస్తు మరణ పున:రుత్థానములోని విశ్వాసి యొక్క ఐక్యతను గూర్చిన అద్భుతమైన సూత్రంను పౌలు ప్రత్యక్షపరుస్తున్నాడు. కాని, 7వ అధ్యాయములో పౌలు **'అయ్యో నేనెంత దౌర్భాగ్యుడను, ఇట్టి మరణమునకులోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?'** అని మొరపెడుతన్నాడు. ఇది పౌలు యొక్క ఆర్తనాదం. ఎందుకంటే క్రీస్తు మరణ పున:రుత్థానముల యొక్క ఐక్యతను పౌలు ఇంకా అప్పటికి అనుభవించలేదు (రోమా 7:24). గనుక మనము రోమా 6వ అధ్యాయం చదివినప్పుడు మనము నాలుగు ప్రాముఖ్యమైన మాటలు కనుగొనగలము

## ఎరుగుట (తెలుసుకొనుట)

'ఎరుగుట' అనగా సన్నిహిత బాంధవ్యం. **'క్రీస్తుయేసులోకి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోకి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?'** (రోమా 6:3)లోని ప్రశ్న ఒక వ్యక్తి వెయ్యిసార్లు చదివినా, ధ్యానించినా దాని యొక్క అనుభవంలోనికి రాని యెడల నిష్ప్రయోజనము. క్రీస్తు మరణ పున:రుత్థానములోని విశ్వాసి యొక్క ఐక్యతను గూర్చి వినినా, చదివినా, ధ్యానించినా ఆ సత్యవాక్కును అనుభవించలేడు. ఈ మాటను గూర్చి మరింతగ రోమా 4,5,6 అధ్యాయములలో చూడగలము.

## ఎంచుకొనుట

**'అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులగాను మిమ్మును మీరే ఎంచుకొనుడి'** (రోమా 6:11) అనే సత్యవాక్కును వ్యక్తిగత జీవితంలో అనుభవించుట చాలా ప్రాముఖ్యం. 'ఎంచుకొనుట' అనేది మనం అనుదిన జీవితములో చదువుట, ధ్యానించుట కాకుండా అనుభవం అయ్యుండాలి.

## అప్పగించుకొనుట

**'మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి'** (రోమా 6:13). ఒకవేళ మన అవయవములను దుర్నీ తికి సాధనములుగా అప్పగిం చుకొనిన యెడల అది నిత్య మరణానికి దారి తీస్తుంది. గనుక మన యొక్క అవయవములను నీతికి సాధనములుగా దేవునికి అప్పగించుకొనిన యెడల అది నిత్యజీవానికి దారి తీస్తుంది.

## విధేయులగుట

**'లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?'** (రోమా 6:16). సాధారణముగా విధేయత ఆశీర్వాదానికి కారణమవుతుంది. మొదటి ఆదాము యొక్క అవిధేయత కారణంగా పాపము సమస్త మానవాళిని ఏలుతూ వస్తుంది. ఆనాటి నుండి కూడా పాపస్వభావం మానవాళిపై అజమాయిషీ చెలాయిస్తుంది. దేవుని ఆత్మద్వారా మొదటి ఆదాము జీవించు ప్రాణియైయున్నాడు. కానీ కడపటి ఆదాము దేవుని ఆత్మ అనుసంధానం ద్వారా జీవింపచేయు ఆత్మయైయున్నాడు. ఆ కడపటి ఆదామే క్రీస్తు (అభిషిక్తుడు). ఈయన యొక్క విధేయత ద్వారా నిత్యజీవము లభించింది.

రోమా 7వ అధ్యాయము, మరికొన్ని లోతైన సత్యాలను బయలుపరుస్తుంది. పాపము యొక్క బలం, దాని ప్రభావము మానవ జాతిని ఎంతగా వినాశనము చేయగలదో తెలియజేస్తుంది. ధర్మశాస్త్రము మానవుని యొక్క అంతరంగములో దాగియున్న పాపాన్ని బట్టబయలు చేస్తుంది. గనుక మానవునికి, ధర్మశాస్త్రానికి ఉండే బాంధవ్యాన్ని మరణము వేరు చేస్తుంది. మరణించినవాడు పాపవిముక్తుడు. అటువలెనే పాపము విషయములో మరణించి పున:రుత్థానడైన క్రీస్తుతో ఐక్యమవుట ద్వారా నిత్యజీవానికి వారసుడయ్యాడు. ధర్మశాస్త్రోపదేశకుడైన పౌలు, ధర్మశాస్త్రము విషయములో అనింద్యుడుగా జీవించినప్పటికీ, తన యొక్క దౌర్భాల్యము, దౌర్భాగ్యతను రోమా 7:24 తెలుపుతుంది. మరియొక విధముగా ధర్మశాస్త్రము తన జీవితాన్ని ప్రప్రథమముగా ఏలుచున్న అనుభవం కలిగి, యేసు యొక్క మరణము ద్వారా తాను ధర్మశాస్త్రమునుండి విడుదల పొందాడు. ఒక విధముగా ధర్మశాస్త్రము తనకి మొదటి భర్తగా తన జీవితాన్ని ఏలునప్పటికీ, యేసు యొక్క జనన, మరణ, పున:రుత్థానము ద్వారా ధర్మశాస్త్రమునుండి విడుదల పొందాడు. మొదటి భర్త మరణము తరువాత క్రీస్తులో తన యొక్క ఐక్యతతో తన రెండవ భర్త యొక్క ఏలుబడికి తనను తాను అప్పగించుకొన్నాడు. అందు మూలముగా రోమా 8వ అధ్యాయమలో ఒక విజయవంతమైన సందేశాన్ని అనుభవపూర్వకంగా వ్యక్తపరుస్తున్నాడు. **'క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు'. 'కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో సమస్తమును కొత్తవాయెను'** (2 కొరింధీ 5:17) క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము పాపమరణముల నుండి ఏలాగు విడిపించగలదో అనేది ఒక అనుభవసాక్ష్యమై యుండాలి. గనుక శుభ శుక్రవారము మరియు క్రీస్తు పున:రుత్థాన దినమును మనము పైన విశదపరచిన సత్యములను గ్రహించకుండా ఎంతకాలము మనము ఆచరించినా నిష్ప్రయోజనము. క్రీస్తు మరణము మరియు క్రీస్తు పున:రుత్థానములే పౌలు యొక్క అంతిమ విజయ సందేశం.

---

### వాక్యం కోసమే నిలబడతాం...

## అడ్వర్టైజ్‌మెంట్ సొమ్ముల కోసం కాదు : బ్రదర్ వైకెయూర్

❖ అడ్వర్టైజ్‌మెంట్‌లు మాకు రాకున్నా పర్వాలేదు ❖ వాటితోనే బ్రతకాలన్నది మాకు తెలియని విద్య

**దేవుని వాక్యంపై మాకున్న ఆసక్తి, నెరవేర్పుల ముందు ఎవరికీ వెరవం. వాక్య భావాన్ని ఉన్నదున్నట్లు అందరికీ చేరవేసేందుకు 'లోకాశల్లో' పడిపోము. వాక్యమే మా బలం. దాని నిరూపణకోసం ఎవరైనా, వారిచ్చే ప్రకటనల ద్వారా వచ్చే సొమ్మునైనా పోగొట్టుకునేందుకు సిద్ధం. అవి మాకు తృణప్రాయం!**

అనేకులు బోధలు చేస్తున్నారు.. తాము చెప్పిందే సత్యము అంటున్నారు. దాన్ని బట్టి విశ్వాసుల్లో వారిపై నమ్మకం పెరుగుతుంది. వారేమి చెప్పినా నమ్మేస్తుంటారు. అలా ఎవర్నీ నమ్మరాదని బైబిలు ఖండితంగా చెబుతుంది. వారు చెప్పినవి అలా ఉన్నాయో లేవో అన్నది బైబిల్లో చూసి పరీక్షించుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది. లేకుంటే ఆ యా బోధల వల్ల మోసపోతారు. విశ్వాసులు తమ కష్టార్జితాన్ని వారికి సమర్పించి వారిని ధనవంతులుగా చేసే అవకాశముంది. ఎవరి బోధలనైనా పరీక్షించి నమ్మాలి. దుర్బోధకుల ఆట కట్టించాలి. మోసగాళ్లను సమాజానికి పట్టి అప్పగించాలి. ఇది 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి చెబుతూనే ఉంది. దుర్బోధలను బయల్పరుస్తూనే ఉంది. ఈ విషయంలో పాఠకులుగా మీరు ఎంతో సహకరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. అందుకు మీకు మా వందనాలు. బోధకులు చెప్పే బోధల్లో.. బైబిలుకు అనుకూలమైన బోధ ఏదో, వ్యతిరేకమైన బోధ ఏదో విశ్వాసులకు తెలిపేందుకు మీరు మరింత సహకరించాలని కోరుతున్నాం. బోధ కోసం పోరాడమన్న బైబిలు మాటే మాకు శిరోధార్యం. అందు మీ సహాకారం మాకు అమూల్యం.

వాక్యంపై ఆసక్తి కలిగి మాతో దేవుని జతపనివారలుగా మీరందిస్తున్న ప్రోత్సాహాన్ని బట్టి మనందరి తరపున మన తండ్రియైన దేవునికి, ఆయన కుమారుడు మన రక్షకుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం.

## 'పరవస్తు సూర్య నారాయణరావుకు పాస్టర్ శివశంకర్ లాజరస్‌కు' మధ్య విభేదాలు!

విశాఖలో ఆదివారం ఆరాధన మొదలెట్టాలని పరవస్తు స్థలాలకై వెదకులాడుతున్నారని, అందుకు పాస్టర్ శివ శంకర్ లాజరస్ సహాయం కోరారని తెలిసింది. పరవస్తు పరిచయమైనప్పటి నుంచి పాస్టర్ శివ నాన్నా అని పిలుస్తారు. పరవస్తు గతేడాది వరకు విశాఖ వస్తే పాస్టర్ శివ లాజరస్‌కు తెలిపేవారు. ఆయన ఇంట్లోనే ఉండేవారని తెలుస్తోంది. అంత సఖ్యతగల వీరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయన్నది విశాఖ క్రైస్తవుల్లో చర్చనీయాంశమైంది. వీరి మధ్య అసలేం జరిగింది? పరవస్తు పాస్టర్ శివని తన అవసరాల కోసం వాడుకున్నారా? దాన్ని పాస్టర్ శివ సహించలేకపోయారా? తదితర అనేక సంగతులు చర్చలకు దారితీస్తున్నాయి. పూర్తి వివరాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. సాధారణంగా వివాదాలు రేగేందుకు అనేకచోట్ల స్వలాభమే కారణమౌతుంది. ఇక్కడా అదే కారణమా? అయితే, ఎవరు ఎవర్ని తమ స్వలాభం కోసం వాడుకోజూసారు అన్నది అతి త్వరలోనే తేలిపోతుంది. ప్రస్తుతం పాస్టర్ శివ శంకర్ లాజరస్ విదేశాలకు వెళ్లారని తెలిసింది. తదుపరి పేపర్లో మరిన్ని వివరాలు పాఠకులకు అందిస్తాం. సేవకుల స్థితిగతులను విశ్వాసులు జాగ్రత్తగా చూచుకోవాల్సిన అవసరం నేటి దినాల్లో ఎంతైనా ఉందన్నది ఇలాంటి విషయాలవల్లా తేటతెల్లమవుతుంటాయి.. జర జాగ్రత్త సుమా!

# Bits For You

- ➤ ప్రపంచంలో ప్రజాస్వామ్య పరిపాలనను మొదట ఆమోదించింది 'గ్రీకులు'.
- ➤ 'జాతీయ మానవ హక్కుల కమిషన్'ను '1993'లో స్థాపించారు.
- ➤ సూర్యుడు ఉదయించే భూమిగా పేరు పొందిన దేశం 'జపాన్'.
- ➤ హిజ్రా యుగాన్ని స్థాపించిన సంవత్సరం 'క్రీ.శ.622'లో.
- ➤ కాంతి కణసిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త 'న్యూటన్'.
- ➤ భారతదేశంలో మొదటి నగర కార్పొరేషన్ 'మద్రాస్'.
- ➤ కరెంటును 'అమ్మీటర్' పరికరంతో కొలుస్తారు.
- ➤ ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లా 'కర్నూలు'.
- ➤ జైనమత స్థాపకుడు 'రుషభనాథుడు'.
- ➤ భారతదేశంలో రెండతస్తుల రైలును 'హౌరా - కోల్‌కతా' నగరాల మధ్య ప్రారంభించారు.
- ➤ మూడు గదుల గుండె ఉండే జీవికి ఉదాహరణ 'కప్ప'.
- ➤ మానవుడి హృదయంలోని గదుల సంఖ్య '4'.
- ➤ ఒకే జీవిలో పురుష, స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలు ఉంటే, ఆ స్థితిని 'ఉభయ లైంగికత' అంటారు.
- ➤ మైక్రోగ్రాము అంటే 'గ్రాములో వెయ్యో వంతు'.
- ➤ రాజ్యాంగం గుర్తించిన భాషలు '22'.
- ➤ 'ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' పుస్తక రచయిత 'స్టీఫెన్ హాకింగ్'.
- ➤ దేశంలో తొలి మూకీ చిత్రం 'రాజా హరిశ్చంద్ర'ను రూపొందించిన వ్యక్తి 'దాదాసాహెబ్ పాల్కే'.
- ➤ ఆర్‌బిఐని జాతీయం చేసిన సంవత్సరం '1949'.

**మీరు ఆశ్చర్యపోయే వివరణలతో భద్రపరచుకొనే విధంగా రూపుదిద్దుకోనున్న**

**'క్రైస్తవనాడు' 10వ, సం॥లో ప్రవేశిస్తున్న సంధర్భాన వెలువడే 'ప్రత్యేక సంచిక'**

వచ్చే ఏడాది (ఈ ఆగస్టు)కి 'క్రైస్తవనాడు' పేపరు పదవ సంవత్సరాన అడుగిడుతోంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోనున్న అన్ని జిల్లాల్లో 'క్రైస్తవనాడు' కుటుంబం ప్రర్యటించనుంది. మిమ్మల్ని కలుస్తుంది. ప్రత్యేక సంచికకు సంబంధించిన వివరాలను తెలుపుతుంది. మీ దగ్గర అందుకు సంబంధించిన వివరాలుంటే వాటిని సేకరిస్తుంది. ఆ సంచికలో ప్రచురిస్తుంది. అవేగాక బైబిలుకు సంబంధించిన ఎన్నో నూతనాంశాలను ఆ సంచికలో వాక్యానుసారంగా వివరిస్తుంది. అందుకు మీ ప్రార్థనా సహకారాలు తప్పనిసరి. మీ మీ కుటుంబ ప్రార్థనల్లో ఆ 'దశమ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక'ను గురించి గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.

- ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల 'క్రైస్తవనాడు' కుటుంబం.

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి

మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో రెండు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు

1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని

2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని

3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి



## బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

మోసగాళ్లకో అస్త్రం...

# ఏం పట్టుకెళ్తాం?!

● విశ్వాసులూ మోసపోకండి ● మీ కష్టార్జితాన్ని అనవసరంగా పోగొట్టుకోకండి ● మీరేమి వింటున్నారో బైబిల్లో చూసుకోండి

**"మనమీ లోకములోనికి ఏమియు తేలేదు. దీనీలోనుండి ఏమియు తీసికొనిపోలేము. కాగా అన్నవస్త్రములు గలవారమైయుండి వారితో సంతృప్తిపొందియుందము. ★**

పై బైబిల్‌మాట చదవని క్రైస్తవులు అరుదు. అనేక బోధకులకైతే అది విశ్వాసులపై ప్రయోగించే ఓ అస్త్రం. విశ్వాసుల్ని అట్టి మాటల గారడీలతో బోల్తా కొట్టిస్తూ, వారి సొమ్ములతో... వారికంటే ఎక్కువ ఆస్తిపాస్తుల్ని ఈలోకంలోనే సంపాదించుట బహుచోద్యం. అవి వీరికి ఆస్తులుకావట. దేవుని సేవకై ఇవ్వబడినవి అనేవాళ్లెందరో. ఇది మరీ చోద్యం! 'దేవుని సేవంటే – దేవుని గురించి తెలియాల్సిన విధంగానే తెలుపుట. సాటి వారికి సహకరించుట. వాక్యంలో బలపరచుట.లోకానున్న వారందరికీ తమలో దేవుని చూపుట. సహోదరుల కోసం తమ ప్రాణం పెట్టుట' అంటారు దేవుని మనసెరిగినవారు. యేసు క్రీస్తు చేసిచూపిన మాదిరది. ఆయన శిష్యులు నాడు అదే చేసారు. మనల్నీ అలాగే చేయమన్నారు.తనవారు లోకాన ఎలా జీవిస్తారోనన్నది తెలిపేందుకే దేవుడు వారందరినీ రుజువుగా ఉంచారన్నది బైబిలిస్తున్న సాక్ష్యం. వారు ఆస్తులు సంపాదిస్తూ బ్రతకాలని అనుకుని ఉంటే, నేడున్న అనేకమంది బోధకులకున్న ఆస్తుల కంటే ఎక్కువే సంపాదించేవారు. తలకొక నగరాన్నే నిర్మించేసేవారే?! ఇప్పటి వారివలే సేవకు ఇంత, అంత పంపండని గాని, సంఘ నిర్మాణాలకు, స్టేడియం నిర్మాణాలకు మీ సహకారం అవసరమని గాని వారు అడుక్కున్నట్లు బైబిల్లో దాఖలాలు లేవు. నాటి ప్రజలే తమ చర స్థిరాస్తులను అమ్మి, ఆ సొమ్మును వారి పాదాలచెంత పెట్టేవారు. దాన్ని అక్కరగలవారికి వారి వారి అక్కరతల చొప్పున అపొస్తులులు పంచేసేవారని బైబిలు సాక్ష్యమిచ్చుట కన్పడని ప్రతివారు గుడ్డివాళ్లా? మోసగాళ్లా? వాక్యాన్ని అతిక్రమించిన పాపులా? ఆలోచించాలి! నేడు, అనేకమంది విశ్వాసులచే సేవకివ్వబడిన వాటిని యేసు శిష్యుల్లా పంచకుండా అందుకు భిన్నంగా తమ యొద్దే ఉంచుకొంటున్నారు. ధనవంతులుగా చలామణి అవుతున్నారు. సమాజానికి ఏ మేలూ చేయనివారుగా, తమ కుటుంబాలకే మేలు చేసుకునే వారిగా బ్రతుకుతున్నారన్నది వాక్యభావమెరిగిన వారి మాట. ధనం ఎక్కువైతే అభద్రత... అశాంతి పెరిగిపోతుంటుంది. అది బోధకులనేకుల జీవితాల్లో మరెక్కువగా ఉందనేందుకు సాక్ష్యంగా కన్పడతారు బోధకుల చుట్టూ ఉన్న బాడీగార్డులు లేక బౌన్సర్లు. దేవుడే మన రక్షకుడు, మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు.ఎవరిచే మనల్ని ముట్టనివ్వడని చెప్పేదీ ఈ బోధకులే. తమ ఆధిక్యతలను నిరూపించుకోవడం కోసం ఒకరికంటే మరొకరు తామే గొప్ప సేవకులమన్న విధాన డబ్బాకొడుతుంటారు. తమ సైన్యంచే అమాయకులు నమ్మేవిధంగా ప్రచారాలు చేయిస్తుంటారు. తద్వారా సొమ్ములు సంపాదిస్తూ సామ్రాజ్యాలు నిర్మించాలనే దురాశతో జీవిస్తుంటారు. విశ్వాసులతో మాత్రం మనం ఈ లోకం నుంచి ఏం పట్టుకెళ్లలేమంటుంటారు. మనది ఈ లోకంకాదు, పరలోకం అంటుంటారు. వారు మాత్రం ఈ లోకానే స్థలాలు, పొలాలు కొంటుంటారు. తమ దర్పం వెలగబెట్టేందుకు విలాసవంత మైన నిర్మాణాలు గావించేందుకు ప్రయత్నిస్తుంటారు. అట్టి వారందరు గొర్రెచర్మం కప్పుకున్న తోడేళ్లే. విశ్వాసులిచ్చింది అప్పుడే అక్కడే అక్కరగల వారికి పంచిన అపొస్తలులు క్రీస్తుకు శిష్యులు. అందుకు భిన్నంగా విశ్వాసులిచ్చింది తమ దగ్గరే ఉంచుకునే వారందరూ సాతాను దూతలని వాక్యంలో పట్టున్న వారి వివరణ. యేసు శిష్యులు ఏ విధంగా బ్రతికారో చెప్పేందుకు ఓ రుజువు 'పౌలు' చే చెప్పబడిన ఈ వాక్యమే. చదవండి... గ్రహించండి..ఇందుకు భిన్నంగానున్న వారందర్నీ నిలబెట్టి ప్రశ్నించండి!

**'మేము విశ్వాసులైన మీ యెడల ఎంత భక్తిగాను, నీతిగాను అనింద్యముగాను ప్రవర్తించితిమో దానికి మీరు సాక్షులు, దేవుడును సాక్షి.' ★**

పౌలు బ్రతుకున ఎంతటి యథార్థత. మరెంతటి గుండె నిబ్బరం. విశ్వాసుల్ని, దేవున్నీ సాక్ష్యంగా పెట్టే ధైర్యం నేడెందరు బోధకుల్లో కన్పడుతుంది? ఆలోచించాలి! పై వాక్యంలో చెప్పబడినవన్నీ తమ బ్రతుకుల్లో చూపే బోధకులుండకమానరు కాని, అందరూ అలా ఉండాలన్నదే దైవోద్దేశం. అట్టి వారికి ఎవరు ఎంతిచ్చినా తక్కువే సుమా! విశ్వాసులూ.. టివీల్లో కన్పడే బోధకుల హంగామాకు లోనుగాకండి. మిమ్మల్ని దేవునిలోపెంచుతూ, ఎల్లప్పుడు మీకందుబాటులో ఉండే మీ కాపరిని మరువకండి. వారిని సన్మానించండి. వాక్యానుసారంగా మనం జీవిస్తుంటే ప్రభువే సహాయకులై మనందర్ని నడిపిస్తారు. తుదకు మన వెంట వచ్చే క్రియల్ని తండ్రియైన దేవునికి కన్పింపజేస్తారు.

**ప్రభువు ప్రతి దుష్కార్యమునుండి నన్ను తప్పించి తన పరలోక రాజ్యమునకు చేరునట్లు నన్ను రక్షించును. యుగయుగములు ఆయనకు మహిమ కలుగునుగాక, ఆమేన్ ★**

తన వాక్యంతో మనల్ని నిరంతరం బలపరుస్తూ కాపాడుతున్న 'తండ్రియైన దేవునికి, మన ఆశీర్వాదాలకు కారణభూతుడును, దేవుని కుమారుడును మరియు మన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రము' **– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

# 'క్రైస్తవనాడు' స్వస్థతలకు వ్యతిరేకం కాదు

(రెండోభాగం)

దేవుని గురించి, ఆయన కుమారుడు మన రక్షకుడునైన యేసుక్రీస్తుని గురించి ఎరుగుటయే నిత్యజీవమన్నది వాక్యం. **'ఆ వాక్యము శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను'** అన్నది యోహాను సువార్త 14వ. వచనం స్పష్టీకరిస్తుంది. వాక్యం– అంటే యేసు అని ఎరగాలి. యేసు ఏం చెప్పారు? సువార్త ప్రకటించమని. సువార్త అంటే ఎవరిష్ట ప్రకారం వారు వివరించేది కాదు. సువార్త అంటే 1కొరింథీ 15:1–4 వరకు ఇలా కనబడుతుంది...

**నేను మీకు ప్రకటించిన 'సువార్త'ను మీకు తెలుపుచున్నాను.... నేను ఏ ఉపదేశ రూపకముగా 'సువార్త' మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న పక్షమందు ఆ 'సువార్త'వలననే మీరు రక్షణ పొందువారైయుందురు. ..... అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను.**

దేవుడింత చక్కగా వ్రాయిస్తే దాన్ని చదివి గ్రహించి గట్టిగా పట్టుకొని ఉండక, తమ ఇష్టానుసారంగా సువార్తంటే వివరించు వారందరూ వాక్యమెరుగని కోవకే చెందుతారు. తాము దాన్ని గట్టిగా పట్టుకొని, విశ్వాసులకూ ఆలాగుననే ఉండాలని బోధించే వారే లేఖనావగాహన ఉన్నవారు. ఆ సువార్త క్రైస్తవులైన వారందరికీ తెలిసిందే. మరింత లోతుగా తమ సంఘాల్లో వారు నేర్చుకుంటూనే ఉంటారు. నేర్చుకొవడం అంటే వాక్యంలో మరింత బలపడడమంటారేగాని సువార్త వినడమనరు. మరి నేటి బోధకులనేకులు పబ్లిక్ మీటింగులు పెడుతూ, విశ్వాసులకే చెబుతూ, దాన్నే సువార్త ప్రకటించడం అంటూ భ్రమపరుస్తున్నారు. సువార్త తెలపాల్సింది దాన్నెరుగని వారికి అనగా క్రైస్తవేతరులకు. అలా చేయాలంటే ఊర్లకు ఊర్లే తిరుగుతూ చెప్పాలి. ఓ స్థలానికి రండి అచ్చట మీకు సువార్త చెబుతామంటే ఇతరులెవ్వరూ రారు. వచ్చేది విశ్వాసులే కారా?

సువార్త ప్రకటిస్తే నమ్మి బాప్తిస్మము పొందుతారని వ్రాయబడింది. అలా నమ్మిన వారందరూ ఏమేమి చేయగలరో మార్కు 16:17,18 వచనాలు సాక్ష్యమిస్తున్నాయి. యేసుని నమ్మిన వారందరూ అవి చేయగలరంటుంది వాక్యం. కాని, ఈ బోధకులు మేమే చేస్తామంటూ భ్రమపరుస్తున్నారు. మార్కులో వ్రాయబడినవన్నీ చేసే అవకాశం అందరికీ అవసరం పడొచ్చు.. పడకాపోవచ్చు. అవి ఆ యా సమయాల్లో సందర్భాల్ని బట్టి యేసునందు విశ్వాసముంచిన వారందరూ చేయగలరు. విశ్వాసులూ! ఎవరూ ఎవర్నీ స్వస్థపరచలేరు.. బాగు చేయలేరన్నది గమనించండి. మన యెడల దేవుని కృపను బట్టి, మనచే జరిగే దేవుని పరిచర్యకు ఆయనే అన్ని విధాలా మనల్ని బాగుచేస్తారు. అట్టి దేవున్నే మనం కలిగున్నాం.. ప్రకటిస్తున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'. మన యెడల మన కుటుంబాల యెడల ఆయన చేసే కార్యాన్ని బోధకులు దొంగిలించి, తమ వల్లే ఆ యా కార్యాలు జరుగుతున్నాయని డబ్బా కొటుకుంటున్నారు. అది వాక్య వ్యతిరేకం. అలా దేవుని మహిమను దొంగిలించిన వారెందరో కాలగతిలో కొట్టుకుపోయారు. వారికి వారింటివారికి కలిగే రోగాలనే స్వస్థపరచుకోలేక జబ్బులతో చనిపోయారని వింటుంటే కాస్త బాధేస్తుంది. వ్యాధులు పోగొడతాం, దెయ్యాలు వెళ్లగొడతాం అంటూ చెప్పుకుంటున్న వారి సంఘాలకెళ్లి చూడండి. గత కొన్నేండ్లగా అక్కడ స్వస్థపడనివారు మీకు చాలామందే కనబడగలరు. అదేమంటే వారికి విశ్వాసం లేదంటారు అట్టి బోధకులు. అంటే అన్నేండ్లగా వారు వచ్చి వింటున్నా వారికి దేవుని యెడల విశ్వాసం కలగలేదన్న మాట. ఇది మరీ చోద్యం. అవును మరి, ఎల్లప్పుడు వీళ్ల గురించే విశ్వాసులు వింటుంటే ఇక వారికి విశ్వాసం ఎలా కలుగుతుంది? ఆలోచించాలి! విశ్వాసం కలగాలంటే..

**'వినుట వలన విశ్వాసం కలుగును, వినుట క్రీస్తుని గూర్చి మాట వలన కలుగును' ★**

పై వాక్యం చదివారుగా! యేసుక్రీస్తుని గురించి ఎలా చెప్పాలో ఎరుగని బోధకులు తమ గురించి మాత్రం బాగానే చెప్పుకుంటుంటారు. అందుకే విశ్వాసులకు ఎంతవిన్నా విశ్వాసం కలుగుటలేదని బైబిల్లో పట్టున్నవారు తమ బాధను వ్యక్తపరుస్తుంటారు. యేసుని గురించి చెప్పక, తాము కాసుని సంపాదించుకునేందుకు నేర్పరితనపు మాటలు మాత్రం కోకొల్లలుగా చెబుతుంటారా బోధకులు. తద్వారా 'కొబ్బరి నూనెడబ్బాలు' 'చేతి రుమాళ్లు', ప్రార్థనా చాపలు' అమ్ముకుంటుంటారు. వాటిని వీరు అమ్మాల్సిన అవసరమేంటి? విశ్వాసుల్ని తెచ్చుకోమనవచ్చుగా! వారు తెచ్చుకుంటే వీరు ప్రార్థన చేస్తే చాలదా? ఆ ప్రార్థనతో అవి వీరు అమ్మే వస్తువుల్లా మారవా? ఆలోచించాలి! అలా విశ్వాసుల్ని ఆ యా వస్తువులు తెచ్చుకోమంటే వీరి 'వ్యాపారం' మూలన పడుతుందన్న భయం వల్లే వారలా చెప్పలేరు. చెబితే ఎకరాలకు ఎకరాల స్థలాలు కొనే అవకాశముండదు. సంఘం పేరున కోట్లాదిరూపాయల ఖర్చుతో రాళ్లు పేర్చి కట్టలేరు. అక్కడా బోధకుల మధ్య పోటీయే! నేను టెంపుల్ కడతానని ఒకరంటే నేను స్టేడియం కడతానని మరొకరు, నేను బైబిల్ కాలేజీ మరియు మ్యూజియం కడతానంటూ మరొకరు తమ తమ ఆధిక్యతల కోసం పోటీలు పడుతున్నారన్నది చూస్తున్నాం. దేవుడు కుటుంబాల్ని కట్టమన్నారు. కట్టడాల్ని కాదన్నది ఎరగాలి. ఎందుకంటే ఆయన కుటుంబాలకు దేవుడు. కట్టడాలకు కాదు. వాటిలో ఆయన ఉండరని అపొస్తలులు కార్యంలో స్పష్టంగా ఉంది. దాన్ని తోసి రాజని ఎవరు బోధించినా వారు సాతాను దూతలే సుమా!

దేవుని వాక్యం దినదినం ఎరుగుతూ దాని కనుకూలంగా జీవిస్తుంటే.. ఏ మేలూ కొదువయై ఉండదు. వాక్యం అనగా యేసు మన హృదయాన నిండుతుంటే మన బ్రతుకు లోకాన పండక మానదు. అనేకులకు మేలు కరంగా ఉంటూ మన తరము వారికి సేవచేయక మానము. తుదకు పరదైసుకి చేరకా మానము. ఈ లోపునే యేసు క్రీస్తు వచ్చేస్తే.. మనం చేరేది పరలోకమందున్న తండ్రియైన దేవుని చెంతకే. మనందరం దేవుని మాత్రమే చేరాలని ఆకాంక్షిస్తూ... – ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

**స్వస్థపరచే దేవున్ని వీడి నూనె డబ్బాలు, రుమాళ్ల వెంట పడకండి. దేవుడే తగు విధంగా అందర్నీ స్వస్థపరచగల సమర్థులు.**

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృతవర్షిణి

మ్యూచువల్లీ ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ఫ్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999




# భక్తి ముసుగులో పాపం

(గత సంచిక తరువాయి)

**4. ప్రసంగాల ముసుగులో పాపం :**

కొందరు దావీదు - బత్షెబ, సమరయస్త్రీ, పాపంలో పట్టుబడ్డస్త్రీ, సొలోమోనురాజు - అతని 100మంది భార్యలు, 300మంది ఉపపత్నులు, ఇవే సంగతులు బోధిస్తుంటారు. మరికొందరైతే పరమగీతములోని శయన స్థానం, పెదవులు, నోరు, కణతలు, నికందరము, ఇరుకుచము, నీ ఉరువులు, నీ నేత్రములు ఇవే మాటల మీద ప్రసంగిస్తారు. ఎన్ని సార్లు అయినా ఇవే విషయాలు! మోషే-ఎర్రసముద్రం పాయలు, హిజ్కియా గురించి, తప్పిపోయిన కుమారుడు గురించి పదే పదే బోధిస్తుంటారు. బైబిల్లో ఇంకా ఏ విషయాలు లేవా? లేక చెప్పేవారికి ఇంకే విషయాలు తెలియవా? తీరా వారు చెప్పేవాటిని ఆధ్యాత్మిక మర్మాలు అంటారు. గొర్రెలాంటి ప్రజలు ఇవన్నీ నిజమేనని వంతపలకడం జరుగుతుంది. బోధించేవాని **'హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా'** (మత్తయి12:34).

ఒక్కోసారి ఇద్దరు బోధించే వారుంటే ఒకరు మీద ఒకరు విమర్శించుకొవటం. ఇతరులు ఏమి వినాలని తమకు అనిపిస్తుందో దాన్నే మాట్లాడుతారు. కొన్నిసార్లు తమ లాభం కోసం తమ ప్రసంగాల్లో ఇతరులను ఇంద్రుడు, చంద్రుడు అని పొగడటం. ఇలాంటి వారి విషయంలో జాగ్రత్త వహించాలి. అట్టి వారిని ఇలాంటివారనవచ్చు.. **'దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురుగాని అసహ్యులును, అవిధేయులును, ప్రతి సత్కార్యము విషయమై భ్రష్టులునై యుండి తమ క్రియలు వలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు'** (తీతు 1:16). దీన్ని చదువుతున్న మీరు, వ్రాస్తున్న మేము ఎలా ఉండాలో బైబిల్ ఇలా తెలియజేస్తుంది. **'తాను హితబోధ విషయమై జనులను హెచ్చరించునట్లు ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను'** (తీతు 1:9).

**5. పాటల ముసుగులో పాపం :**

డిసెంబర్ నెల క్రిస్మస్ కార్యక్రమాల్లోను, సంఘం వార్షికోత్సవ వేడుకల్లోను, చాలా మట్టుకు వాక్యం విందామని వెళ్తే వారి బోధల్లో భూతద్దం పెట్టి వెదకినా మనకు వాక్యం దొరకదు. మరి ఏముంటాయంటారా? పాటలు, డాన్సులు. అవికూడా యవ్వనస్తులు, పెద్దవయస్సుగలవారు అందరూ కలిసి గెంతులేస్తుంటారు. వారు అవలంభించే తీరుచూస్తే - అవి రికార్డింగ్ డాన్సులా? అనిపించకమానదు. ఆఖరుకి ఈ డాన్సులన్నవి అతి పరిశుద్ధ స్థలాలని వారిచే చెప్పబడిన చోటే వేస్తున్నా పట్టించుకోని స్థితికి వారెదిగిపోవుట కడు శోచనీయం. కొన్ని సం॥ క్రితం ఇలాంటి పాటలతో చిన్న పిల్లల కార్యక్రమాలే జరిగేవి. ఇప్పుడు పెద్దలు, యౌవనస్థులు కూడా పండగ ముసుగులో, పాటల ముసుగులో పడిపోతున్నారు. వీరేకాదండోయి అనేకమైన పాటలు పాడిన వారు కూడా డాన్సులు వేసే సన్నివేశాలు మన అందరికి తెలుసు. సువార్తలకని అనేక ప్రాంతాలు వెళ్లి ఆ చోట పాడుచుండగా స్టెప్‌లు వేసేవారున్నారు. మన వాళ్ల భక్తి తీరు ఎంత మారిందో! నేను పాటలు పాడవద్దు అని వాయిధ్యాలు వద్దని చెప్పడం లేదు.

**'ఒకనికొకడు కీర్తనలతోను, సంగీతములతోను, ఆత్మ సంబంధమైన పాటలతోను, హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు' (ఎఫెసీ 5:19).**

**6. పండగల ముసుగులో పాపం**

ఈ కార్యక్రమాలకి ఎం.ఎల్.ఎ.లను రాజకీయ నాయకులను, మంత్రులను ఇతరులనేకులను ఆహ్వానిస్తూ వేదికలెక్కిస్తుంటారు. 'నాకు అన్ని మతాలు ఇష్టమే, అన్ని మతాల సారాంశం ఒక్కటే అంటారు' వచ్చిన రాజకీయ నాయకులు. దాన్ని ఖండించే సాహసం ఆ యా బోధకులు చేయలేరు. నాదుడు ఒక్కడుండడు. వారు చెప్పిందే నిజమైతే మనం ప్రత్యేకింపబడి యేసుని నమ్మాల్సిన అవసరమేంటి? మతం మారిపోయామని, మతమార్పిడిలు చేస్తున్నామని వారిచే అన్పించుకునేది ఎందుకు? ఆలోచించాలి!

**'ఎద్దును గాడిదను జతచేసి భూమిని దున్నకూడదు'** (ద్వితి. 22:10).



బ్రదర్ సామ్యూల్ రాజు
విశాఖపట్నం.

ప్రియులారా! దేవుడు చెప్పింది ఈ దినాల్లో చాలా సంఘాల్లో జరిగించ డంలేదు. ఆ సంఘ కాపర్లు కూడా నేర్పడం లేదు. ఇవి వాస్తవాలు. మన అందరికీ తెలుసు. దీని ద్వారా మనము నమ్ముకున్న యేసు క్రీస్తు, తండ్రియైన దేవుడు సంతోషిస్తారా? ఇవి అన్నీ అంగీకరిస్తారా? మనల్ని నడపాల్సింది వాక్యమే.. **'పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయంచనివారునై యుందురు. ఇట్టి వారికి విముఖుడవై యుండుము'** (1తిమోతి 3:5).

__పాఠకులకో మనవి!__

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే స్వశీర్షకల్లో ఇతరుల రచనలు ప్రచురించుకొనే అవకాశముంది. మీకున్న ఆలోచనను వాక్యం ద్వారా కాస్త వివరించి మాకు పంపితే చాలు. దాన్ని వాక్యానుసారంగా మరనేకుల మేలుకై మరింత విస్తరించి ప్రచురిస్తాం. బ్రదర్ సామ్యూల్‌రాజు (విశాఖపట్నం) మాకు అలా ఇచ్చిందే పై ఆర్టికల్. చదివి మీ అభిప్రాయాలు, అభ్యంతరాలు వాక్యానుసారం తెలుపగలరు. మీ రచనలు పంపగలరని కోరుతున్నాం. - ఎడిటర్

# వెలుగు..!



**వివేకవతి.జో.**
**అధ్యక్షులు**
**నెల్లిమర్ల బాప్టిస్ట్ సంఘం**

**యే**సు చెప్పెను : నేను లోకమునకు వెలుగును, రక్షణయై యున్నాను.

లోకానికి వెలుగు, అన్నారు అయితే లోకము చీకటిమయమా? అవును గాఢాంధకారమే. ఎందు కనగా అగాధ జలములపై దేవుని ఆత్మమాత్రం అల్లాడుచుండెను. అప్పుడే దేవుడు వెలుగు కమ్మనెను. మనుషులను దేవుడు సృష్టింపకమునుపే వెలుగు కల్గింది. ఆవాక్కే దైవవాక్కు. ఆయనే దేవుడు (జనక సుతాత్మలు). కనుక ఆయన లోకమునకు వెలుగైయున్నాడు.

మానవులను దైవం తన స్వరూపం, దివ్య స్వరూపము, దేవత్వం ఉట్టిపడే వారిగా సృజించెను. తన ఊపిరిజోసి సృజించిన (తన బిడ్డలు)గ సృజించెను. కానీ వారు ఆ దివ్యస్వరూపము (తేజోస్వరూపము) నిత్యవెలుగును, నిత్యజీవమును పోగొట్టుకుని మరణాంధకారంలో ప్రవేశించారు (పాపముచేసి). మరణము చీకటిలో ఉంటుంది (నరకం). అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు నిత్యముండును. ఆదిలో నుండిన తన తేజోమయాన్ని దైవత్వాన్ని (జగతుత్పత్తికి ముందే ఉన్న) త్రిత్వంలో కొమరునిగ మరల ఆ వెలుగు లోకములోనికి వచ్చి పాపాన్ని పారద్రోలి మరణాన్ని జయించి (చీకటిని) తరిమి మరల మానవులను రక్షించి తన నిత్యవెలుగులోనికి మనలను నడిపించారు. అదే రక్షణ ఈ రక్షణ. ఈ రక్షణ మానవులకు యేసుక్రీస్తు వలన సంభవించినది.

ఇంతగొప్ప రక్షణను (వెలుగు) మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఎలా? మరణపు చీకట్లను తప్పించుకోగలం. అవి నిత్యముండునవి. మనుష్యునికి ఒక్కమారే వెలుగు సంభవిస్తుంది. అది నిర్లక్ష్యంచేస్తే మరి దేవుడు మరలా మనలను రక్షించే అవకాశం లేదు. ఒకే సారి మానవులందరు మృతిపొందుదురు. ప్రపంచ ప్రళయదినమున అదే ఆత్మదినము రెండవమారు ప్రత్యక్షమయినప్పుడు ఆ దివ్య జ్యోతి దర్శనమిస్తుంది. అయనే క్రీస్తు. ఆయనను నమ్మినవారు మరల ఆయనతో కూడా నిత్యవెలుగులో ప్రవేశిస్తారు. అక్కడ సూర్యకాంతి అక్కరలేదు, దీపకాంతి అవసరంలేదు గొఱ్ఱెపిల్ల యేసుక్రీస్తు ప్రకాశమానమైన వెలుగు. నీ మార్గముల మీద వెలుగు ప్రకాశించును. యోబు 22:23.




❖ న్యూజెర్సీ నగరంలో స్పూన్‌ల కోసమే ఒక మ్యూజియం ఉంది. అందులో అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి సేకరించిన 5400 చెంచాలున్నాయి.

❖ గ్రీస్ జాతీయగీతంలో 158 చరణాలున్నాయి.



❖ టూత్ బ్రష్‌ను 1498లో కనుగొన్నారట

❖ ఏ దేశంలో చూసినా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ఆడవాళ్ల కంటే మగవాళ్ల సంఖ్యే ఎక్కువ.

❖ పెంపుడు కుక్కలు ఎక్కువగా ఉంది అమెరికాలో. ఆ తరువాత స్థానం ఫ్రాన్స్‌ది.

❖ చర్మంపై నలుపు, తెలుపు గోధుమరంగు... ఇలా మూడురంగులూ ఉండే పిల్లులను టార్టీస్ లేదా కాలికోస్ అంటారు.

❖ చంద్రుడిపై అడుగు పెట్టిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్‌అల్డ్రిన్ అక్కడ తిన్న ఆహారం... వేయించిన టర్కీకోడి మాంసం.



❖ అమెరికాలో ఉన్న డాక్టర్లలో 38శాతం భారతీయులే.

❖ శరీరంలో చెమట పట్టే భాగాల్లో ఒక చదరపు అంగుళంలో ఐదున్నర లక్షల బాక్టీరియాలు ఉంటే, పొడిగా ఉండే చోట కేవలం 13000 ఉంటాయి.

❖ వడ్రంగిపిట్ట ఒక్క క్షణంలో ఇరవై సార్లు ముక్కుతో పొడవగలదు.

❖ వెదురు గడ్డిజాతికి చెందినది.

❖ మనకున్న దుమ్ము చాలనట్టు ప్రతిరోజూ అంతరిక్షం నుండి పది టన్నుల దుమ్ము భూమిపై పడుతుందట.


❖ పూర్వకాలం నుంచి అందరికీ తెలిసిన వెజిటేరియన్ వస్తువు బఠాణి.

❖ నెపోలియన్ యుద్ధ పథకం వేసేటప్పుడు ఇసుక డబ్బాలలో గీతలు గీస్తూ తన సైన్యానికి వివరించేవాడు.

❖ లెమన్ షార్క్‌కు రెండు వారాలకొకసారి పళ్లు ఊడిపోయి కొత్తగా పళ్లు వస్తుంటాయి. వాటికి సంవత్సరానికి ఇరవై నాలుగు వేల పళ్లు వస్తాయట.

❖ రోమన్ చక్రవర్తి కలీగ్యులా తన గుర్రాన్నే రాజ్యానికి సెనెటర్‌గా నియమించాడు. ఇలాంటి పనుల వలనే అతడు పిచ్చివాడుగా ముద్రపడిపోయాడు.

❖ అతిగా ఆందోళనలు లేని వ్యక్తులు నిద్రకు ఉపక్రమించిన తరువాత ఏడు నిమిషాల్లో నిద్రలోకి జారుకుంటారు.





❖ షార్క్‌లు ఎంత షార్ప్ అంటే - అవి ఒకటిన్నర కిలోమీటరు దూరాన ఉన్న రక్తపు చుక్క వాసనను కూడా పసిగట్టగలవు.

❖ ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ముప్పయి శాతం మంది సూయిసైడ్ నోట్ రాస్తున్నారట.

❖ చాలా దేశాల్లో పెళ్లిళ్లు సగటున వంద మంది అతిథుల మధ్య జరుగుతుంటే అమెరికాలో మాత్రం 175 మంది అతిథుల మధ్య జరుగుతుంన్నాయుట. ఈ సంఖ్య మనదేశంలో ఇంకా ఎక్కువే ఉంటుంది.

❖ విశ్వంలో మొత్తం పది బిలియన్లకు పైగా పక్షులున్నాయి.

❖ ప్రపంచంలోని ఒంటెల సంఖ్య 19 మిలియన్ల వద్ద ఆగిపోయింది. ఇప్పటి వరకు దాన్ని మించలేదట.



**10వ, సంవత్సరంలో.. ప్రముఖ బోధకులనేకుల వాక్యానుసార వివరణలతో ప్రత్యేకంగా రూపుదిద్దుకోనుంది 'క్రైస్తవనాడు'. దుర్బోధలకు చెక్ చెప్పే సద్బోధలతో.. అనేక మర్మగర్భ విషయాల వివరణలతో.. అనేక ప్రశ్నలకు, సందేహాలకు వాక్యానుసార జవాబులతో అనగా తిరిగి ప్రశ్నించలేని వివరణలతో.. మిమ్మల్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేస్తుందన్న విధాన.. ఇప్పటి వరకు ఏ క్రైస్తవ పత్రికా ఈ విధాన రూపుదిద్దుకోలేదన్న మీ అభినందనలు, ఆశీర్వాదాలు పొందేట్లు.. రాబోవు రోజుల్లో 'క్రైస్తవనాడు మరెంతగానో అభివృద్ధి చెందాలని మీకన్పించేట్లు.. అందుకు మీ ప్రార్థనా సహకారాలు లభించేట్లు.. దేవుని వాక్యంలో ఉన్నదున్నట్లు.. సంచలనాత్మక దైవవాక్య భావాలను అలవోకగా పాఠకులందరికీ తగుమాత్రపు వెలకే లభించేట్లు రూపుదిద్దుకుంటోంది... 'క్రైస్తవనాడు' 10వ, సంవత్సర ప్రత్యేక సంచిక! నేడే మీ కాపీ రిజర్వు చేసుకోండి. మీ ఇంటికే వచ్చి మీ కుటుంబాన్ని అనేక దైవానుకూల సంగతులతో పలుకరిస్తుంది. మీ మన్ననలను పొందుతుందన్నది మా నమ్మకం! పాతనిబంధన - దేవుడే మనకు నివాసం, కొత్త నిబంధన - మనమే దేవునికి నివాసం.. అట్టి దేవున్ని మనం కలిగున్నందుకు.. 'దేవునికి స్తోత్రము'.**

**- బ్రదర్ వై.కనకరాజు**

# అధికార దాహము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



**చా**లా మంది అధికారము కొరకైన దాహము; పదవుల కొరకైన వ్యామోహము, అన్నిటిమీద పెత్తనము కావాలనే కోరిక; గొప్పతనము, గుర్తింపు కావాలని వాటి కొరకు ప్రాకులాడుతుంటారు. అధికారము, గొప్పతనము హెచ్చు దేవుని వలననే కలుగుతాయి. అందుకే విశ్వాసి అధికార దాహము తొలగించుకోవాలి. మన జీవి తముల ద్వారా దేవుని నామమునకు మహిమ కలగాలి. పౌలు భక్తుడు – నేనేమై యున్నానో అది దేవుని కృపయైయున్నాను అని అంటున్నాడు. ఈ రోజున నీకు మంచి పేరు, గొప్ప స్థానము కలిగియుంటే అది దేవుని మహా కృపద్వారా లభించిందని దేవుని మహిమపరచాలి. కొందరు ఎప్పుడూ ఆ గొప్ప వారిలాగా ఈ గొప్ప వారిలాగా ఉండాలని ఆశిస్తారు. నీవు ఎవరిలాగానో ఉండాలని ఆశించకుండ దేవుడు నిన్ను ఏ స్థితిలో నుండి పిలిచాడో ఆ స్థితిలో ఉండి దేవుని చిత్తము నెరవేరుస్తు న్నప్పుడు తగిన సమయమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడు. అధికారము, ఘనత దేవుని వలననే కలుగుతుంది.

**"తూర్పునుండియైనను పడమటినుండియైనను అరణ్య మునుండియైనను హెచ్చుకలుగదు. దేవుడే తీర్పు తీర్చువాడు ఆయన ఒకని తగ్గించును ఒకని హెచ్చించును."** –కీర్తనలు 75:6,7.

ప్రమోషన్, అధికారము, గొప్పతనమనేవి తూర్పు, పడమర, దక్షిణము నుండి రాదుగాని ఉత్తర దిక్కునుండి అంటే దేవుడుండే సభా ర్వతము నుండే నీకు హెచ్చు కలుగుతుందని కీర్తనకారుడు అంటున్నాడు.

**"యెహోవా నా హృదయము అహంకారము గలది కాదు నా కన్నులు మీదు చూచునవి కావు నాకు అందని వాటియందైనను గొప్పవాటియందైనను నేను అభ్యాసము చేసికొనుట లేదు. నేను నా ప్రాణమును నిమ్మళపరచుకొనియున్నాను. సముదాయించుకొని యున్నాను. చనుపాలు విడిచిన పిల్ల తన తల్లియొద్ద నున్నట్లు చనుపాలు విడిచిన పిల్లయున్నట్లు నా ప్రాణము నా యొద్ద నున్నది. ఇశ్రాయేలూ, ఇది మొలుకొని నిత్యము యెహోవా మీదనే ఆశపెట్టుకొనుము."** –కీర్తన 131:1–3.

చంటిబిడ్డకు ఆకలివేసినప్పుడు ఏడుస్తుంది. వెంటనే తల్లి బిడ్డను ఒడిలోకి తీసికొని పాలు ఇవ్వగానే కడుపు నిండా పాలు త్రాగి తల్లి ఒడిలో హాయిగా నిద్రిస్తుంఇ. అలాగే దేవుని బిడ్డలు నిశ్చలముగా ఉండాలి. నాకు అందనివాటియందు నేను అభాసము చేయకుండ నా ప్రాణము సముదాయించుకొని చనుపాలు విడిచిన బిడ్డ తల్లియొద్దనున్నట్లు నేను నిత్యము దేవుని మీద ఆశపెట్టుకొని నిమ్మళముగా ఉన్నానని కీర్తనకారుడు అంటు న్నాడు. విశ్వాసులు అందని వాటికొరకు ఆశపడకుండ దేవుని మీద ఆధారపడి ఏ కలవరము లేకుండా నెమ్మది గానున్నప్పుడు తగిన కాలములో ఆయన నిన్ను హెచ్చి స్తాడు. నీవు అధికారము కొరకు ప్రాకులాడినంత మాత్రమున అది నీ యొద్దకు రాదు నీ హృదయములో అహంభావము ఉండకూడదు. అధికార దాహముంటే తొలగించుకోవాలి.

**"ఏడ్చువారితో ఏడువుడి; ఒకనితో నొకడు మనస్సు కలిసి యుండుడి. హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి."** – రోమా 12:16.

కొందరు ఎప్పుడు గొప్పవాటినే వెదకుతుంటారు గాని హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటి యందు ఆసక్తులైయుండుడని అపో.పౌలు రోమీయులకు వ్రాస్తున్నాడు. కొందరు తామే గొప్పవారమనే గర్వముతో తమకంటే తక్కువ స్థితిలో ఉన్నవారితో మాట్లాడరు. అట్టివారితో కలువకుండ, సహవాసము చేయకుండ ఉంటారు. కాని పౌలు భక్తుడు – ఏడ్చువారితో ఏడువుడి; ఒకినితో ఒకడు మనస్సు కలిగి యుండమని ఉపదేశిస్తున్నాడు. యేసుప్రభువు – పరలోకములో తండ్రితోకూడ ఉండే ఆ గొప్ప భాగ్యమును విడిచిపెట్టి తన్ను తాను రిక్తునిగా చేసికొని శరీరధారిగా వచ్చి పాపులమైన మన రక్షణార్థము సిలువలో మరణించాడు. ఆయన మూడున్నర సంవత్సరాల పరిచర్యలో కుంటివారిని, గ్రుడ్డివారిని, కుష్టురోగులను స్వస్థ పరచాడు. పరిసయ్యులు, యాజకుల వంటి గొప్పవారితో కాక దీనులతో సహవాసము చేశాడు. ప్రభువే మనకు మంచి మాదిరిగా ఉన్నాడు. ఆయన ఏనాడు గొప్పతనమును వెదకలేదు. మరణము పొందుంతగా అనగా సిలువ మరణము పొందునంతగా తన్నుతాను తగ్గించు కొన్నందున అన్ని నామముల కంటే పై నామము ఆయనకు అనుగ్రహింపబడింది. ప్రతి మోకాలు ఆయన నామములో వంగునట్లు ప్రతి నాలుక ఆయన నామము మహిమ పరచునట్లు తండ్రియైన దేవుడు యేసుప్రభువును హెచ్చించాడు (ఫిలిప్పీ 2:5–11). అందుకే క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు కలిగి యుండాలి. అధి కారము, గొప్ప తనము కొరకు ఆరాటపడకుండ దేవుడు నిన్నే స్థితిలో ఉంచాడో ఆ స్థితిలో దేవుని మహిమపరుస్తు, దేవుని చిత్తము నెరవేర్చాలి. ఆయన బలిష్ఠమైన రెక్కల క్రింకు వచ్చి నిన్ను నీవు తగ్గించుకొన్నప్పుడు తగిన సమయమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడు. నీవేమైయున్నావో ఆయనకు తెలుసు; నిన్నెందుకు పిలిచాడో అది ఏవునికి తెలుసు అందుకే దేవుని మీద ఆశపెట్టుకొని నెమ్మదిగా ఉండడము నేర్చుకోవాలి.

**"కొండొక కోతి చెట్టు కొనకొమ్మ మీద నుండ**
**క్రింద గండ భేరుండ సింహ నికురంబులుండవే!!**

కొతి చెట్టుకొన కొమ్మ మీద కూర్చుంది. చెట్టు క్రింద ఏనుగు, సింహము, పులి వంటి జంతువులు కూర్చుని ఉన్నాయి. అన్నిటికంటే చిన్నదైన కోతి చెట్టుకొమ్మ మీద కూర్చున్నంత మాత్రమున, అది క్రిందనున్న ఏనుగు, సింహము వంటి జంతువుల కంటే గొప్పదని అర్థమా? క్రింద ఉన్నా పైన ఉన్నా దేని విలువ దానికుంటుంది. అందుకే విశ్వాసి ఎప్పుడు తాను ఇతరుల కంటె గొప్పవా డనని అనుకోకుండా దేవుడు నిన్నెక్కడ ఉంచాడో అక్కడ నిన్ను నీవు తగ్గించుకొని యుండాలి. తగిన కాలమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడనే విశ్వాసము గలిగి నిరీక్షించాలి.

నీవు ఎప్పుడూ అధికారము కావాలని, అందరికంటే నేనే గొప్పవాడిగా ఉండాలని ఆశించకూడదు. అది అప వాది లక్షణము. సాతానుడు అలాగే దేవునితో సమానునిగా ఎంచుకొని గర్వించి పడిపోయాడు. అధికార దాహము నీలో ఉంటే అది నీకు ముప్పు తెస్తుంది. నీ ఆత్మీయ జీవతమును పతనము చేస్తుందని గ్రహించి అధికార దాహము నీ హృదయములో నుండి తొలగించు కోవాలి.

**"అహంకారులై యుండకుడని అహంకారులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను – కొమ్ము ఎత్తకుడి, ఎత్తుగా కొమ్ము ఎత్తకుడి పొగరుపట్టిన మాటలాడకుడి అని భక్తిహీనులకు నేనే ఆజ్ఞ ఇచ్చుచున్నాను."** – కీర్తనలు 75:4,5

క్రొవ్విన ఎద్దు ఏ విధముగా కొమ్ములు పైకెత్తి మెడచాచి. హూంకరిస్తు ప్రపంచమును అణచివేస్తానన్నట్లు పరుగుతీస్తుందో ఆలాగున అహంకారులై పొగరుపట్టిన మాటలు మాట్లాడవద్దని కీర్తనకారుడు భక్తిహీనులకు ఆజ్ఞాపిస్తున్నాడు. విశ్వాసి మాటలు ఎప్పుడూ మృదువుగా, కృపాసహితముగా ఉప్పువేసినట్లు రుచికరముగా ఉండాలి. పొగరుపట్టిన మాటలు గర్వపు మాటలు మాట్లాడితే దేవుడు నీ కొమ్ము విరిచేస్తాడు. అందుకే అణకువ కలిగి యుండాలి. అప్పుడు దేవుని దయచేత నీ కొమ్ము హెచ్చింపబడుతుంది. క్రొత్త తైలముచేత అంటబడతావు. నీ హృదయములో ఉన్న అహంకారము తొలగించుకోవాలి. దేవుడే ఒకరిని హెచ్చిస్తాడు, ఒకరిని తగ్గిస్తాడు. ఘనతా ప్రభావములు ఆయన సన్నిధిలో ఉన్నాయనే జ్ఞానము కలిగియుండాలి.

**"ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి, పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా, ఆయన యొక చిన్నబిడ్డను తనయొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను. మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు."** – మత్తయి 18:1–4

పరలోక రాజ్యములో ఎవరు గొప్పవారని శిష్యులు యేసు ప్రభువును అడిగినప్పుడు – మీరు మార్పునొంది చంటిబిడ్డలవలె పవిత్రముగా ఉండి, మిమ్మును మీరు తగ్గించుకుంటే అట్టివారే పరలోకములో గొప్పవారని యేసుప్రభువు చెపుతాడు. గొప్పవాడుగా ఉండగోరువాడు అందరికి పరిచారము చేస్తు దాసుడిగా ఉండాలంటాడు. చంటిబిడ్డలు నిర్మలమైన మనస్సు కలిగియుంటారు. వారిలో ఈర్ష్య, అసూయ, దేవ్వషము, పగ అనేవి ఉండవు. అలాగే విశ్వాసి చంటిబిడ్డవలె నిర్మలమైన మనస్సాక్షి కలిగి తన్ను తాను తగ్గించుకొన్నప్పుడు దేవుడు హెచ్చిస్తాడు. అధికార దాహం, పెత్తనము కోరడము, గొప్పతనము ఆశిస్తు అందరూ తననే మెచ్చుకోవాలనుకొనే స్వభావము నీలోనుండి పూర్తిగా తొలగించుకోవాలి. అట్టి ఆలోచనలు యేసు నామములో బంధించాలి.

అధికార దాహమున్న చోట మత్సరము, వివాదము ప్రతి నీచకార్యముంటుంది. అందుకే సంఘములలో గొడవలు, కుటుంబములో గొడవలు. నేనే అందరి కన్నా గొప్పవాడిని అనే భావము ఉండకూడదు. సిలువలో వ్రేలాడుతున్న యేసుప్రభువును నిదానించి చూడు ఆయన తగ్గింపు, సమర్పణ, త్యాగము, విధేయతతో తండ్రియైన దేవుని చిత్తమును సంపూర్ణముగా నెరవేర్చాడు. విశ్వాసులు ఇవన్నీ నేర్చుకోవాలి. అధికారము ఐశ్వర్యము వెంట పరుగెత్తకు. తృణప్రాయమై నశించువాటి యందు దృష్టి నిలుపక నిత్య జీవమునకు వారసుడవటానికి, భళా నమ్మకమైన మంచి దాసుడా అని ప్రభువు ప్రశంసించాలని ప్రయాసపడాలి. ప్రభువు మెచ్చుకొనువాడు ధన్యుడు.

కుటుంబములో భార్యా భర్తలు నీవెంత, నేనెంత అంటే ఆ కాపురము నిలువదు. కుటుంబము నిలబడాలంటే ఒకరిని నొకరు గౌరవిస్తూ, క్షమిస్తూ, ప్రేమిస్తూ త్యాగము వహించుచు తగ్గించుకోవాలి. యేసు ప్రభువు యొక్క స్వభావము కలిగియుండాలి. గొప్పవాటిని వెదికినంత మాత్రమున గొప్ప వాడవు కావు గాని నిన్ను నీవు తగ్గించుకొని యున్నప్పుడే గొప్పవాడవు అవుతావు. ప్రభువు శిష్యులతో – మనుష్య కుమారుడు పరిచర్య చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము పెట్టుటకు వచ్చానని చెపుతాడు. ఆయన మూడున్నర సంవత్సరాలు శిష్యులతో ఉన్నప్పుడు వారు ఏ విధముగా జీవించాలో వారికి అనేక ఉపమానములతో విశదముగా బోధించాడు.

**"పిలువబడినవారు భోజనపంక్తిని అగ్రపీఠములు ఏర్పరచుకొనుట చూచి ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను – నిన్నెవరైనను పెండ్లివిందుకు పిలిచినప్పుడు అగ్రపీఠము మీద కూర్చుండవద్దు; ఒకవేళ నీకంటె ఘనుడు అతనిచేత పిలువబడగా నిన్నును అతనిని పిలిచినవాడు వచ్చి – ఇతనికి చోటిమ్మని నీతో చెప్పును, అప్పుడు నీవు సిగ్గుపడి కడపటి చోటున కూర్చుండ సాగుదువు. అయితే నీవు పిలువబడినప్పుడు, నిన్ను పిలిచినవాడు వచ్చి – స్నేహితుడా, పైచోటికి పొమ్మని నీతో చెప్పులాగున నీవు పోయి కడపటి చోటున కూర్చుండుము; అప్పుడు నీతో కూడ కూర్చుండువారందరి యెడల నీకు ఘనత కలుగును. తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింప బడునని చెప్పెను."** – లూకా 14:7–11

విందులలో ఎలా ప్రవర్తించాలో కూడ శిష్యులకు ఉపదేశించాడు. నిన్ను నీవు గొప్పగా యెంచుకొని అగ్రపీఠములు కోరుకోవద్దు. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును; తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని బోధిస్తున్నాడు. గొప్ప స్థానము కోరడము, అందరూ నిన్ను గుర్తించాలని అనుకోవడము మానుకోవాలి.

**"సీమోనను ఒక మనుష్యుడు లోగడ ఆ పట్టణములో గారడీచేయుచు, తానెవడో యొక గొప్పవాడని చెప్పుకొనుచు, సమరయ జనులను విభ్రాంతిపరచుచుండెను. కొద్దివాడు మొదలుకొని గొప్పవాని మట్టుకు అందరు – దేవుని మహాశక్తి యనబడిన వాడు ఇతడే అని చెప్పుకొనుచు అతని లక్ష్యపెట్టిరి."** – అపొ.కార్య.8:9,10

గారడీ సీమోను తానే గొప్పవాడనని చెప్పుకుంటున్నాడు. ఇతరులు నీ గొప్పతనము తెలుసుకొని గొప్పవాడవని చెప్పాలి గాని సొంతగా నిన్ను నీవు గొప్ప చేసికోకూడదు. గారడీవాడైన సీమోను దేవుని యొక్క మహాశక్తి అని ప్రజలనుకుంటున్నారు. ఫిలిప్పు భక్తుడు దేవుని రాజ్యమును గూర్చి, యేసు నామమును గూర్చి, రక్షణ సువార్తను బోధించగానే అనేకులు వాక్యమునంగీకరించి బాప్తిస్మము పొందారు. అపొస్తలులైన పేతురు, యోహాను భక్తులు వారిమీద చేతులుంచి ప్రార్థించినప్పుడు పరిశుద్ధాత్మను పొందారు. అనేకమైన సూచక క్రియలు మహత్కార్యములు యేసునామములో జరిగించడము చూచిన గారడీ సీమోను ఈ వ్యాపారమేదో బాగుంది, ఈ పరిశుద్ధాత్మ శక్తి నాకు కావాలి అని అపొస్తలుల పాదముల యొద్ద వెండి బంగారమును పెట్టి నేను కూడ ఈ పరిశుద్ధాత్మను పొందునట్లు నా కొరకు ప్రార్థన చేయుమని పేతురు యోహానులను అడుగుతాడు. వాని హృదయములో ఉన్న దురుద్దేశమును పేతురు గ్రహించి – నీ హృదయము దేవుని యెదుట సరిగా లేనందున పరిశుద్ధాత్మలో నీకు పాలుపంపులు లేవు కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు పొంది ప్రభువును వేడుకొనుమని గద్దిస్తాడు.

**"అందుకు పేతురు – నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరము సంపాదించుకొందునని తలంచు కొనినందున నీ వెండి నీతోకూడ నశించునుగాక. నీ హృదయము దేవుని యెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులు లేవు. కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు నొంది ప్రభువును వేడుకొనుము;"** – అపొ.కా. 8:20–22

గారడీ సీమోను డబ్బుతో పరిశుద్ధాత్మను పొంది ప్రజలందరిలో గొప్పవాడిగా గుర్తింపు పొందుతూ డబ్బు సంపాదించాలనుకొన్నాడు. కాని హృదయములను పరి శోధించే దేవుడు పేతురులోనున్నాడు గనుక అతని ఉద్దే శములు సరిగా లేవని గద్దిస్తాడు. దైవకార్యములు చేయా లంటే నీ ఉద్దేశములు దేవుని ఎదుట సరిగ్గా ఉండాలి. అప్పుడే దేవుని కార్యములో నీకు పాలు ఉంటుంది. విశ్వాసి ఎప్పుడూ నిర్మలమైన మనస్సాక్షి కలిగి ప్రోక్షింప బడిన హృదయము గలిగి యుండాలి. పరిశుద్ధాత్మశక్తి పొంది నశించిపోతున్న ఆత్మలను రక్షించాలి. దేవుని నామము నీ ద్వారా మహిమ పరచబడాలి. పాపులను పరిశుద్ధ మార్గములోకి నడిపించాలి. అంతేగాని నీవేదో గుర్తింపు పొందుతూ అందరూ నీయందు లక్ష్యముం చాలనే దురుద్దేశముతో పరిశుద్ధాత్మను కోరుకుంటే ఏనాడు పొందలేవు. నీలోని అధికార దాహమే నీ పతన మునకు దారితీస్తుంది.

**"వారు మోషేచేత మాత్రమే యెహోవా పలికించెనా? ఆయన మా చేతను పలికింపలేదా? అని చెప్పుకొనగా యెహోవా ఆ మాటవినెను."** – సంఖ్యాకాం. 12:2

నీవు మాట్లాడే ప్రతి మాటను దేవుడు వింటాడు జాగ్రత్త! నీ హృదయంలో ప్రతి తలంపు ఆయనకు తెలుసు. దేవుడు మోషేను ఏర్పరచుకున్నాడు. మిర్యాము అహరోనులను మోషేకు సహకారులుగా ఉండమన్నాడు. కాని, మిర్యాము అహరోనులు – మోషేనే గొప్పవాడా? మోషేచేత మాత్రమే యోహోవా పలికించెనా? మా చేత పలికింపలేదా అని చెప్పుకొనగా ఆ మాటలు దేవుడైన యోహోవా విని శిక్షించాడు. మోషే నాయకుడిగా దేవుని చేత ఎన్నుకోబడినను గర్వించక, తన్ను తాను గొప్పవాడిగా ఎంచుకొనక భూజనులందరిలో సాత్వి కుడుగా ఉన్నాడు. కాని, మోషేకు సహకారులుగా ఉండు టకు పిలువబడిన మిర్యాము అహరోనులు గొప్పతన మును, అధికారమును కోరుతూ మోషే మీద సణుగు తున్నారు. మోషేలో ఉన్న సాత్వికము తగ్గింపు వారిలో లేదు. ఎవరిని ఎక్కడుంచాలో, ఎవరిని హెచ్చించాలో, ఎవరిని తగ్గించాలో దేవునికి బాగుగా తెలుసు. గొప్ప తనము కొరకు ప్రాకులాడితే ఏమీ పొందలేవు. నిన్ను దేవుడు నియమించిన స్థానములో నమ్మకముగా ఉంటూ నిన్ను నీవు తగ్గించుకొని వినయ మనస్సుతో దేవుని చిత్త మును నెరవేర్చినప్పుడు తగిన సమయమందు దేవుడే నిన్ను హెచ్చిస్తాడు. ప్రతి ఆశీర్వాదము దేవుని యొద్ద నుండే వస్తుంది గనుక నీ లక్ష్యం ఆయనపై ఉండాలి. నీ ద్వారా దేవుని నామము మహిమపరచబడాలి. నీవు తగ్గాలి ఆయన హెచ్చాలి. యేసుప్రభువు తండ్రి చిత్త మును నెరవేరుస్తూ తండ్రియైన దేవుని మహిమ పరుస్తున్నాడు. **"నేను నా మహిమను వెదుకుటలేదు;"** – యోహాను 8:50 అని అంటున్నాడు. అలాగే యేసు ప్రభువును వెంబడిస్తున్న మనము మన గొప్పలు చాటు కోకుండా మన ద్వారా దేవుని నామమును మహిమ పరచాలి.

నీవు దాన ధర్మములు, నీతికార్యములు చేయునప్పుడు ఇతరులు నీవెంత గొప్పవాడవో అని ప్రశంసించాలని ఆశించకుండ రహస్యమందున్న నీ తండ్రి చూచి నీకు ప్రతిఫలము ఇచ్చునట్లు రహస్యముగా చేయాలి. ప్రార్థన చేయునప్పుడు కూడ మనుష్యులు నీవెంత ప్రార్థనా పరుడవని తెలుసుకోవాలని వేషధారులవలె ప్రార్థన చేయవద్దు. నీవు ప్రార్థన చేసినా, దాన ధర్మములు చేసినా, ఉపవాస ప్రార్థనలో ఉన్నా నీ గొప్పతనము ప్రకటించుటకు కాదు గాని రహస్యమందున్న దేవుడు చూచి నీకు ప్రతిఫలము ఇస్తాడని చేయాలి. కాబట్టి మీరేమి చేసినను అది దేవుని మహిమకొరకు చేయాలి.

**"కాబట్టి మీరు భోజనముచేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి."** – 1కొరింథీ 10:31

మన జీవితముల ద్వారా దేవుడు మహిమ పరచ బడాలి. కాబట్టి అధికార దాహము, అందరూ గుర్తిం చాలని ఆశించడము, ఇతరుల మెప్పుకోరడము, అందరి మీద పెత్తనము చెలాయించాలనే తలంపులు నీ హృద యంలోనుండి తొలగించుకోవాలి.

**ప్రార్థన :** ప్రభువా, మాలోనున్న అధికార దాహమును తొలగించి మమ్మును నీ రక్తము ద్వారా కడిగి పవిత్ర పరచు. అందని వాటియందు, గొప్పవాటియందు మా దృష్టి నిలుపకుండ మమ్మును మేము తగ్గించుకొని నీ బలిష్ఠమైన చేతుల క్రింద దీనమనస్కులమై యుండే కృపను దయచేయుమని యేసు నామములో అడుగుతు న్నాము తండ్రీ. ఆమెన్!

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**


ప్రధానులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్‌చౌదరిగారు

**'దైవసేవ-దేశసేవా తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'**

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!! అందుచేతనే వేదాంతికుడైన పౌలు 'ప్రజలు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?' అని వాపోయాడు.

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

**స్త్రీలకు ప్రత్యేక వసతి**

**భోజనము, వసతి :** ఉచితం
**బోధనా భాష :** తెలుగు

**ఏప్రియల్ 13 నుండి మే 23 వరకు 40 రోజులు ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహించబడును.**

**ప్రత్యేకతలు**
ఉన్నత విద్యార్హతలు, వాక్య పరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపక బృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము, కంప్యూటర్, ప్రాథమిక ఆంగ్ల భాష





**వివరములకు :**
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A),
డైరెక్టర్, మరనాత వేద పాఠశాల
50-43-9, పి & టి కొలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949590555, 8897884111
maranathavisakha@gmail.com, maranathavizag@yahoo.com

## టిప్

❑ స్వచ్ఛమైన బాదం నూనె చర్మానికి చక్కని టానిక్‌లా పని చేస్తుంది. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీములు, లోషన్లకు బదులుగా ఆల్మండ్ ఆయిల్ వాడకం మంచి ఫలితాలనిస్తుంది. చలికాలంలో అన్ని రకాల చర్మ తత్త్వాల వాళ్లూ దీనిని వాడవచ్చు. ముఖంతో పాటుగా చేతులు, కాళ్లకు కూడా (చలికి ఎక్స్‌పోజ్ అయ్యేంత వరకు) రాస్తుంటే మాయిశ్చరైజర్‌గా పని చేస్తుంది. చర్మం మీదున్న మచ్చలు, గీతలు వంటివి తొలగిపోతాయి.



రెవ.ఎ.ఆర్.స్టీవెన్‌సన్

# సువార్త సంగీత పండుగలు

తేదీలు : 2015 మే 11,12

**యలమంచిలి**
కాలేజీ గ్రౌండ్స్, విశాఖ జిల్లా.

కన్వీనర్
పాస్టర్ కింగ్ సాల్మన్

ముఖ్య ప్రసంగీకులు : **డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్** గారు
'క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్', అడ్డురోడ్డు, విశాఖ జిల్లా.

# మంత్ర, తంత్ర, గారడీలకు కేంద్రంగా... వీరున్నారా?


బ్రదర్ పి.ఐజక్, హైద్రాబాద్


బ్రదర్ పాస్టర్ ప్రవీణ్, బెల్లంపల్లి



డా. థామస్, రాజమండ్రి

## వీరు చెప్పేది, చేసేది బైబిలుకు అనుకూలమా వ్యతిరేకమా? ఇందుగల సత్యాసత్యాలేంటి?

'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ వాక్యానుసారవివరణ 'అందరి' మేలుకోసం.. ● మోసాలు అరికట్టేందుకు ● తద్వారా వాక్యంలో బలపడేందుకు ● ఇతరులచే విమర్శింపబడకుండేట్లు క్రైస్తవజీవితాలుండేందుకు చదవండి! చదివించండి!! వీలున్నంత మందితో పంచుకోండి!!! : **వాక్యాసక్తిపరులు**

రెండు తెలుగు రాష్ట్రాల్లోనున్న అనేకులు 'క్రైస్తవనాడు' దృష్టిలో వీరే ఉన్నారా? ఇంకెవరూ లేరా? లేక 'క్రైస్తవనాడు' పక్షపాతం చూపుతోందా? అంటూ మరికొందరి పేర్లను మాకు తెలుపుతున్నారు. 'క్రైస్తవనాడు'కు ఇటువంటి పక్షపాతం లేదన్నది మా వ్రాతలే నిరూపిస్తాయని పాఠకులకు మరోసారి గుర్తుచేస్తున్నాం. పై లిస్టులో ఇప్పుడు క్రొత్తగా వీరిని చేరుస్తున్నాం. ప్రతీవారి బోధల్లో మంచి, చెడులను బయల్పరుస్తూ లేఖనాల్లోగల దైవోద్దేశాలతో సరిచూస్తూ వివరిస్తాం. అందెట్టి సందేహం లేదు. మేం వ్రాసిందాన్ని మీరు కూడా పరీక్షించగలరు. మరిన్ని వివరాలు పాఠకుల ఆసక్తిని, స్పందనను బట్టి రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు. **( గత పేపర్ల నుంచి ఇటువంటి విషయాలపై వివరణలు ఇస్తూనే ఉన్నాం. పాఠకులు గమనించగలరు.)**


బ్రదర్ శ్యామ్ కిషోర్, హైద్రాబాద్


పి.జె.స్టీఫెన్‌పాల్, విశాఖ.

# సత్యమేంటో తెలిపేందుకు... 'క్రైస్తవనాడు' వెరవదు!

**❑ అజ్ఞానులను చూచి 'క్రైస్తవనాడు' వెరువదు ❑ దైవజ్ఞానులను, లోకజ్ఞానులను గౌరవిస్తుంది ❑ అనవసరంగా ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు. ❑ దేవుని గూర్చి 'సత్యమే' చెబుతుంది. లోకాన్ని గూర్చి 'నిజమే' చెబుతుందన్న పాఠకుల నమ్మకాన్ని ఎన్నడూ పోగొట్టుకోదు.**

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి, అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి? ఆలోచించాలి! అందువల్ల మనం వాక్యసారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింపజేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అలాగే పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు లోకాన్ని దాని ఆశల్ని సంపాదిస్తూ నెరవేర్చుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. **సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం.** అలా సరిచేసుకున్న వారెందరోగలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికి అభినందనలూ తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుటే. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను క్రీస్తులో మలచుకొనుటకు ప్రయత్నించుట. ఇలా అందరూ చేయాలన్నది వాక్యాన్నెరిగినవారి హితవు. అలా చేసేవారందరికి నిరంతరం దేవుడు సహాయం లభిస్తుందన్నది నిర్వివాదం. అట్టి దేవున్నే మనం కలిగున్నాం. వాక్య సారాంశాన్ని ఉన్నదున్నట్లు తెలుపుతూ 'క్రైస్తవనాడు' చేస్తున్న పోరాటానికి తొలినాళ్లనుంచీ తమ ఆశీర్వాదాలతో తగిన విధంగా బలపరుస్తూ సహకరిస్తున్న మన తండ్రియైన దేవునికి, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్థనా సహకారాలూ దానికి తోడై మమ్మల్ని ప్రోత్సహిస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము' **-బ్రదర్ వైకెయార్.**

# కాపర్ల సహవాస కూడిక

**విశాఖలో....** 'పీస్ మాస్టర్స్ చర్చ్' కాపరి రెవ.పి. భాస్కరరాజు అధ్యక్షులుగానున్న 'మధురవాడ పాస్టర్స్ ఫెలోషిప్' కాపర్లందరు 'పీస్ మాస్టర్స్ చర్చ్‌లో' కూడుకున్నారు. రాబోవు రోజుల్లో జరిగే సేవను గురించి, ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్నదాని గురించి చర్చించుకున్నారు. వాక్యాన్ని రెవ.పి.భాస్కర రాజు అందించారు. తదనంతరం అందరికీ ప్రేమవిందును, కానుకలను రెవ.పి.భాస్కరరాజు దంపతులు అందించారు. ఈ సందర్భంలో దంపతులు ఇరువురికి 'డాక్టరేట్లు' వచ్చిన సంధర్భాన వారికి అందరూ అభినందనలు తెలియజేసారు.








# సేవన్నది ఒకప్పుడేనా...? ఇప్పుడు లేదా....?!

కొండల్లోను, కోనల్లోను, అడవుల్లోను, గ్రామాల్లోను, రవాణా సదుపాయల్లేని ప్రాంతాల్లోను క్రీస్తునెరుగని వారికి 'సువార్త' చెప్పి... సహకరించేది మీ జీవితాల్లో ఒకప్పటిదేనా? లేక ఇప్పుడూ ఉందా?

అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఉండాలి. జీవితాంతం వరకు మన బ్రతుకుల్లో అట్టి పరిచర్య కన్పడాలి. అలా ఉన్నవారే క్రీస్తు పరిచారకులు. అప్పటి సేవనుబట్టి దేవుడిచ్చిన దాంతో ఇప్పుడు విలాసాలు వెలగబెట్టువారు దేవుని ఆశను అడియాశగా మార్చినవారే. ఇది అనేకమంది లేఖనపండితుల మాట! చెవినబెట్టి ఆచరించండి. మరింత దీవెనకు పాత్రులవండి. దేవుడిచ్చిన దాంతో సేవ చేయక దోచుకున్నవారు, దాచుకున్నవారు లోకంలో సాక్ష్యం పోగొట్టుకొని నశించుట చూచాం. కాబట్టి దైవచిత్తానికి వ్యతిరేకులై దైవోగ్రతకు పాత్రులవకండి. జాగ్రత్త సుమా.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20